RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

# వాయిస్ ఆఫ్ ప్రజలు

ప్రజల గొంతుక - నిజం కోసం..



వాట్సాప్‌లో పాఠశాల విద్యా సేవలు ప్రారంభం

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | శుక్రవారం, జూన్ 19, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 59 | పేజీలు: 8 | వెల : రూ.1



## తెలంగాణను ఎడ్యుకేషన్, స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

### 27.50 లక్షల మంది విద్యార్థులకు యంగ్ ఇండియా స్టూడెంట్స్ కిట్స్ పంపిణీ ప్రారంభం

హైదరాబాద్, జూన్ 19: విద్యార్థినీ, విద్యార్థుల్లోని నైపుణ్యాలను వెలికితీసి వారిని సమాజంలో గొప్ప పౌరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి లిఎ. రేవంత్ రెడ్డిలి అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే ఎడ్యుకేషన్ హబ్‌గా, స్పోర్ట్స్ హబ్‌గా అభివృద్ధి చేయడమే తన సంకల్పమని స్పష్టం చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ లిశివ ప్రతాప్ శుక్లాలితో కలిసి రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులకు యంగ్ ఇండియా స్టూడెంట్స్ కిట్స్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యా రంగానికి సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలను కూడా ఈ సందర్భంగా ప్రారంభించారు. సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, “విద్యార్థులు బాగా చదువుకోవాలి. చదువుకోవడానికి అవసరమైన ప్రతి సౌకర్యాన్ని కల్పించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. ఇప్పటికే పాఠశాలల్లో బ్రేక్‌ఫాస్ట్, మధ్యాహ్న భోజనం, స్నాక్స్ అందిస్తున్నాం. భవిష్యత్తులో విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించే అంశాన్ని కూడా

(మిగతా 2వ పేజీలో)

## జనసేన తెలంగాణ రాష్ట్ర కార్యాలయం ప్రారంభం

### జెండా ఆవిష్కరించిన పవన్ కల్యాణ్.. తెలంగాణ తల్లికి నమస్కారం



హైదరాబాద్, జూన్ 19: జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జనసేన జెండాను ఆవిష్కరించి కార్యాలయంలోకి ప్రవేశించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయన తెలంగాణ తల్లి చిత్రపటానికి నమస్కరించారు. అనంతరం రాష్ట్ర నాయకులతో కలిసి పార్టీ భవిష్యత్ కార్యాచరణపై ముచ్చటించారు. తెలంగాణలో పార్టీని మరింత బలోపేతం చేయడం, సంస్థాగతంగా విస్తరించడంపై ఈ సందర్భంగా చర్చలు జరిగినట్లు సమాచారం. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు హాజరై ఉత్సాహభరిత వాతావరణాన్ని సృష్టించారు.




### చిన్నారుల ఆరోగ్యం, ఆనందమే

## అసలైన అభివృద్ధి: మంత్రి సీతక్క

### చాంద్రాయణగుట్టలో అంగన్వాడీ-కమ్-పాలన కేంద్రం ప్రారంభం

చాంద్రాయణగుట్ట నియోజకవర్గ పరిధిలోని అరుంధతి నగర్‌లో అంగన్వాడీ కేంద్రం-కమ్-పాలన (డే కేర్) కేంద్రాన్ని మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులకు యూనిఫాంలు పంపిణీ చేసి, వారి అభ్యాస ప్రదర్శనలను వీక్షించి అభినందించారు. అనంతరం లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా..బోయ కార్పొరేషన్ వైస్ చైర్మన్ బోయ నగేష్, చిన్నారులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో తొలి పాలన కేంద్రాన్ని చాంద్రాయణగుట్ట నియోజకవర్గంలో ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. ఆరు నెలల నుంచి మూడు సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు సంరక్షణ, పోషకాహారం, ఆటల ద్వారా అభ్యాసం అందించేందుకు ఈ కేంద్రం ఉపయోగపడుతుందని తెలిపారు. వేల రూపాయలు ఖర్చు చేసి ప్రైవేట్ నర్సరీల్లో చేర్పించాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వం ప్రజల ఇంటి వద్దకే నాణ్యమైన సేవలను తీసుకువచ్చిందన్నారు. అంగన్వాడీ కేంద్రం, పాలన కేంద్రాన్ని ఒకే ప్రాంగణంలో ఏర్పాటు చేయడం ద్వారా ఒకే కుటుంబంలోని చిన్నారులందరికీ సమగ్ర సేవలు అందేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఉపాధి కోసం బయటకు వెళ్లే తల్లులకు ఈ డే కేర్ కేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని, పిల్లల సంరక్షణ కోసం మహిళలు తమ ఉద్యోగాలు, ఉపాధిని వదులుకోవాల్సిన పరిస్థితులను అధిగమించేందుకు ప్రభుత్వం భరోసా కల్పిస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు చిన్నారుల సంరక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా పాలన కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఆరు నెలల నుంచి మూడు సంవత్సరాల వరకు చిన్నారులను ఈ కేంద్రాల్లో ఉంచి వారి సంరక్షణ బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని స్పష్టం చేశారు. చిన్నారుల కోసం ప్రత్యేకంగా ఆటవస్తువులు, అభ్యాస సామగ్రి, పోషకాహారం అందుబాటులో ఉంచామని చెప్పారు. చిన్నారి జీవితంలోని మొదటి వెయ్యి రోజులు అత్యంత కీలకమైనవని, ఆ దశలో మెదడు ఎదుగుదలతో పాటు శారీరక, మానసిక వికాసం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. అందుకే గర్భధారణ దశ నుంచి తొలి రెండు సంవత్సరాల వరకు తల్లులు, చిన్నారులకు అవసరమైన పోషకాహారం, ఆరోగ్య సేవలు, సంరక్షణ అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. అంగన్వాడీ సేవలను మరింత బలోపేతం చేస్తూ పిల్లలకు విద్యతో పాటు పోషకాహారం, అల్పాహారం కూడా అందిస్తున్నామని తెలిపారు. ప్రైవేట్ నర్సరీలకు దీటుగా అంగన్వాడీ కేంద్రాలను తీర్చిదిద్దుతూ 57 రకాల ఆటవస్తువులు, యూనిఫాంలు, నాణ్యమైన ప్రీ-స్కూల్ విద్యను అందిస్తున్నామని చెప్పారు. ఆరు సంవత్సరాల లోపు పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు

(మిగతా 2వ పేజీలో)

## ఆదాయ వనరుల పెంపుపై ప్రభుత్వం దృష్టి

### పర్యాటకం, ఇసుక ఎగుమతులు, రిజిస్ట్రేషన్ల ద్వారా ఆదాయ వృద్ధికి కార్యాచరణ

### మన వనరులే మన పెట్టుబడి: ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

హైదరాబాద్, జూన్ 19: ప్రభుత్వానికి అధిక ఆదాయాన్ని సమకూర్చే రంగాలపై పూర్తి స్థాయిలో దృష్టి సారించాలని ఉప ముఖ్యమంత్రి లిమల్లు భట్టి విక్రమార్కలి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర వనరులే ప్రభుత్వ పెట్టుబడిగా భావించి సంపద సృష్టి దిశగా కార్యాచరణ చేపట్టాలని సూచించారు. శుక్రవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో నిర్వహించిన వనరుల సమీకరణపై మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో మంత్రులు లిఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, లిలిజూపల్లి కృష్ణారావులి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన భట్టి విక్రమార్క, రాష్ట్రంలోని పర్యాటక అవకాశాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని పేర్కొన్నారు. పర్యాటక ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ భూములు, ఆస్తులను సమర్థవంతంగా వినియోగించి రాష్ట్ర ఖజానాకు ఆదాయం సమకూర్చాలని అధికారులను ఆదేశించారు. గోవా, కేరళ రాష్ట్రాలు పర్యాటక రంగాన్ని సమర్థంగా ఉపయోగించుకుంటున్నాయని, అక్కడ ఉపాధి అవకాశాలతో పాటు జీడీపీ వృద్ధికి కూడా పర్యాటకం కీలకంగా మారిందని తెలిపారు. తెలంగాణలో కూడా అదే తరహాలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు.



#### దేవాలయ, ఎకో, హెల్త్ టూరిజంపై ప్రత్యేక దృష్టి

దేవాలయ పర్యాటకం, ఎకో టూరిజం, హెల్త్ టూరిజం రంగాల్లో మరింత దూకుడుగా ముందుకెళ్లాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. వారాంతాల్లో హెలికాప్టర్ టూరిజాన్ని ప్రోత్సహించే ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. శ్రీశైలం, నాగార్జునసాగర్ బ్యాక్‌వాటర్స్ ప్రాంతాల్లో పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టులను చేపట్టాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలోని అనేక పర్యాటక ఆస్తులు పూర్తిస్థాయిలో వినియోగంలో లేవని, వాటిని పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) విధానంలో అభివృద్ధి చేసి సంపద సృష్టించాలని అన్నారు.పర్యాటక కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు, అభివృద్ధి పనులు

(మిగతా 2వ పేజీలో)

## నీట్ రీ-ఎగ్జామ్ అభ్యర్థులకు టీజీఎస్ ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం

### హాల్ టికెట్ చూపిస్తే పరీక్షా కేంద్రాలకు ఉచిత రాకపోకలు

### సకాలంలో చేరేందుకు ప్రత్యేక బస్సుల ఏర్పాటు: నాగిరెడ్డి

హైదరాబాద్, జూన్ 19: ఈ నెల 21న దేశవ్యాప్తంగా నిర్వహించనున్న నీట్ (NEET) రీ-ఎగ్జామ్‌కు హాజరయ్యే అభ్యర్థులకు టీజీఎస్ ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు సంస్థ వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగిరెడ్డి ప్రకటించారు.రాష్ట్ర రవాణా శాఖ మంత్రి ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు తమ హాల్ టికెట్‌ను చూపించి ఇంటి నుంచి పరీక్షా కేంద్రానికి, తిరిగి పరీక్ష అనంతరం ఇంటికి ఉచితంగా ప్రయాణించవచ్చని వెల్లడించారు. ఈ ప్రత్యేక సౌకర్యం ఏసీ సర్వీసులు మినహా టీజీఎస్ ఆర్టీసీకి చెందిన అన్ని బస్సుల్లో అందుబాటులో




(మిగతా 2వ పేజీలో)



## భూవివాదాలు లేని తెలంగాణే లక్ష్యం: మంత్రి పొంగులేటి

### వచ్చేనెల నుంచి రాష్ట్రవ్యాప్తంగా భూముల రీ-సర్వే.. తొలి దశలో 2,240 గ్రామాల ఎంపిక

హైదరాబాద్, జూన్ 19: భూ సమస్యలు, భూవివాదాలు లేని తెలంగాణ నిర్మాణమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రెవెన్యూ శాఖ మంత్రి లిపొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా భూముల రీ-సర్వే కార్యక్రమాన్ని దశలవారీగా చేపట్టాలని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.శుక్రవారం రెవెన్యూ అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో మొత్తం

(మిగతా 2వ పేజీలో)

# బోరబండలో లైట్‌హౌస్ సెంటర్ ప్రారంభించిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్





హైదరాబాద్, జూన్ 19: (వాయిస్ టుడే .) జీహెచ్ఎంసీ, యూబీఎస్, లైట్‌హౌస్ కమ్యూనిటీస్ ఫౌండేషన్ (ఎల్‌సీఎఫ్) సంయుక్త ఆధ్వర్యంలో బోరబండలో యువతకు ఉచిత నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు కల్పించే లైట్‌హౌస్ సెంటర్‌ను ప్రారంభించారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వల్లాల నవీన్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై కేంద్రాన్ని ప్రారంభించారు. 18 నుంచి 35 ఏళ్ల మధ్య వయస్సు గల యువతకు ఐటీ, బ్యాంకింగ్, డిజిటల్ మార్కెటింగ్, గ్రాఫిక్ డిజైనింగ్, డేటా అనలిటిక్స్, రిటైల్ తదితర రంగాల్లో ఉచిత శిక్షణ అందించి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఇప్పటికే 1,800 మందికి శిక్షణ అందించగా, వారిలో అధిక శాతం మందికి ఉపాధి లభించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ఐసీఐసీఐ బ్యాంక్, వివిపై ఇండియా, స్టాంటెక్, కేర్‌ఆఫ్ సంస్థలతో పాటు న్యూ వాయిస్ ఫౌండేషన్, శ్రీ మోడల్ ఫౌండేషన్, వినిషా ఐటీ, ఎడ్యుబ్రిడ్జ్, అనుడిప్ ఫౌండేషన్ భాగస్వాములుగా ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వల్లాల నవీన్ యాదవ్ మాట్లాడుతూ, బోరబండ పరిసర ప్రాంతాల యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని నైపుణ్యాలను పెంపొందించుకొని ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ఇండియాలో50 బ్రాంచ్ లు ఉన్నాయని. హైదరాబాద్లో ఐదు బ్రాంచ్లు ఏర్పాటు చేశామని చెప్పారు.. కోచింగ్ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లు అందించిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఉమారాణి ఆపరేషన్ టీమ్. రూఖయ్య ఖాన్.. శ్రీనివాస్. జిహెచ్ఎంసి అధికారులు మరియు స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## ప్రజలకు నిత్యం అందుబాటులో వుంటూ వారి సమస్యల పరిష్కారమే నా ప్రథమ కర్తవ్యం

### – ఎమ్మెల్యే, బి.ఆర్.ఎస్.ఎల్.పి. విప్. కె.పి.వివేకానంద.

కుత్బుల్లాపూర్ జూన్19 (వాయిస్‌టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ వారి నివాసంలో వివిధ కాలనీలు, బస్తీలకు చెందిన ప్రజలు మర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రాంతాల్లో నెలకొన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజలందరినీ ఆప్యాయంగా పలకరించి, ఎంతో ఓర్పుతో వారి సమస్యలను ఒక్కొక్కటిగా విన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీరు, పారిశుద్ధ్యం, రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ తదితర స్థానిక సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని, వాటి పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే పలువురు స్థానిక ప్రజలు, సంఘాల ప్రతినిధులు మరియు అభిమానులు తమ కుటుంబ, సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను ఎమ్మెల్యే అందజేసి ఆయా కార్యక్రమాలకు హాజరు కావాలని ఆహ్వానించారు. వారికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేస్తూ, సాధ్యమైన మేరకు కార్యక్రమాలకు హాజరయ్యేందుకు ప్రయత్నిస్తానని తెలిపారు. ప్రజలతో నిరంతరం మమేకమై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే శ్రీ కె.పి. వివేకానంద్ ప్రజానిబద్ధతను ప్రజలు ఈ సందర్భంగా అభినందించారు.



## సీఎం సహాయనిధి పేదలకు గొప్ప వరం

### -- కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ జూన్ 19(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని సాయిబాబా నగర్ మరియు బాచుపల్లి ప్రాంతాలకు చెందిన అంబుగోల ప్రసాద్ మేకల రుద్రమదేవి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. చికిత్సకు అవసరమైన ఆర్థిక స్తోమత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సంప్రదించారు. వెంటనే స్పందించిన హన్మంతన్న, రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో బాధితులకు వైద్య చికిత్స మరియు శస్త్రచికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంర్ఫ్ -- ఎల్ ఓ సి ) ద్వారా రూ.6,00,000/- (ఆరు లక్షల రూపాయలు) మంజూరు అయ్యేలా చర్యలు చేపట్టారు.

ఈ సందర్భంగా మంజూరైన సీఎంర్ఫ్ -- ఎల్ ఓ సి పత్రాలను కొలన్ హన్మంత్ రెడ్డి బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,సీఎం సహాయనిధి పేద ప్రజలకు గొప్ప వరం. ఆర్థిక ఇబ్బందులతో చికిత్స పొందలేని వారికి ప్రభుత్వం అండగా నిలుస్తూ వారి జీవితాల్లో ఆశను నింపుతోంది"అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులు దృష్టి సారించాలి

### కాలనీలో పర్యటించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి



కుత్బుల్లాపూర్ జూన్ 19(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ సర్కిల్-59 పరిధిలోని 294 బహదూర్‌పల్లి డివిజన్, ఇందిరమ్మ కాలనీలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రోటోకాల్ ఁ కోఆర్డినేషన్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి కాలనీ ప్రజలతో కలిసి పర్యటించారు. వారు మాట్లాడుతూఇందిరమ్మ కాలనీలో అనేక సమస్యలు ఉన్నాయని కాలనీ వాసులు నా దృష్టికి తీసుకురాగా నేరుగా కాలనీ ప్రజలతో కలిసి పర్యటించడం జరిగింది ముఖ్యంగా డ్రైనేజీలు ఎక్కడికక్కడ పొంగిపొర్లి రోడ్లపై ప్రవహిస్తున్నాయని దుర్వాసనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పారిశుద్ధ్య నిర్వహణకు సంబంధించిన ఇంజనీరింగ్ సెక్షన్ అధికారులకు ఇక్కడ ప్రజలు ఎదుర్కొన్నటువంటి సమస్యలను తెలియజేయడం జరిగింది. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో రోడ్లు డ్రైనేజ్ వీధిలైట్లపై అధికారులు దృష్టి సారించాలని తెలియజేశారు కాలనీ ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న అందుబాటులో ఉంటానని కాలనీ ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏఆర్ సాదు యాదవ్ వేణు కుమార్ అమర్నాథ్ పటేల్ .పరశురాం గౌడ్ ధర్మారెడ్డి నరేష్ రెడ్డి కాశీనాథ్ సలీం భాయ్ మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.



## శివసేన 60వ ఆవిర్భావ దినోత్సవం

నాగారం, జూన్ 19:-(వాయిస్ టుడే): శివసేన తెలంగాణ రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో శివసేన 60వ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం ఇక్కడ ఘనంగా నిర్వహించి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శివసేన వ్యవస్థాపకులు బాలాసాహెబ్ ఠాక్రే ఆశయాలను, సిద్ధాంతాలను స్మరించుకుంటూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో శివసేనను బలోపేతం చేయాలని సంకల్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు సింకారు శివాజీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుధాకర్, మెడ్చల్ ఇన్‌చార్జ్ అక్కల సురేష్ కుమార్, గీతేష్ కడే, రామ్‌కిషన్ జీ, మరియు రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు. బాలాసాహెబ్ ఠాక్రే ఆశయాలే మా మార్గదర్శకం. తెలంగాణలో శివసేన జెండాను ప్రతి నియోజకవర్గంలో రెపరెపలాడేలా కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.



## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదినం వేడుకలు

### ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ

నాచారం (వాయిస్ టుడే):కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని తార్నాక డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిరుద్ ఆధ్వర్యంలో లాలాపేట స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఈ సేవా కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... రాహుల్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా, ఆయన పుట్టినరోజున ఆర్భాటాలకు దూరంగా ఉంటూ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. ఆసుపత్రిలోని జనరల్ వార్డులతో పాటు ప్రసూతి వార్డులోని రోగులను, వారి సహాయకులను పలకరించి, వారికి పండ్లు, బ్రెడ్లు అందజేశారు. రాహుల్ గాంధీ నిండు నూరేళ్లు ఆరోగ్యంగా వర్ధిల్లాలని, దేశ ప్రజల కోసం ఆయన చేస్తున్న పోరాటం విజయవంతం కావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ కమిటీ ప్రతినిధులు, అనిల్ కుమార్ ( కోటి ), మాచర్ల అరవింద్, సంపత్, చైతన్య, మహమ్మద్ అజీమ్ , యువజన కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ భవానీ నాగలింగేశ్వర స్వామి ఆలయంలో రుద్రాభిషేకం, హోమం

నాగారం, జూన్ 19:-(వాయిస్ టుడే): స్థానిక శ్రీ భవాని నాగలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రతిరోజు ఉదయం 6 గంటలకు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకము నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ తెలిపారు. రుద్రాభిషేకం అనంతరం ఉదయం తొమ్మిది గంటలకు రుద్ర హోమము (హోమము) ఎటువంటి రుసుము లేకుండా భక్తులచే జరుపబడుతుందని, శనివారం సందర్భంగా ఉదయం ఏడు గంటలకు శ్రీ భక్త వీరాంజనేయ స్వామి వారికి అభిషేకము అలంకరణ మంగళహారతులు ఎటువంటి రుసుము లేకుండా భక్తులచే నిర్వహించినున్నట్లు ఆలయ కమిటీ ధర్మకర్త, చైర్మన్ మాదిరెడ్డి ప్రతాప్ రెడ్డి తెలిపారు.



## రాంపల్లిలో ఘనంగా రాహుల్ జన్మదిన వేడుకలు

నాగారం, జూన్ 19:-(వాయిస్ టుడే): రాంపల్లి గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రజలకు స్వీట్లు పంపిణీ చేసి, ఆయన దీర్ఘాయుష్షు, మంచి ఆరోగ్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ చేసిన మేడ్చల్ డిసిసి ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్

కుత్బుల్లాపూర్ జూన్ 19(వాయిస్ టుడే): కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా షాపూర్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ( పి హెచ్ సి ) పేషెంట్లకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ భవిష్యత్తులో భారత ప్రధానమంత్రి బాధ్యతలు చేపట్టాలని ఆకాంక్షించారు. అలాగే ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో దీర్ఘాయుష్షుతో ఉండాలని కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూన రాఘవేంద్ర గౌడ్, చౌడా శ్రీనివాసరావు, నాగిళ్ల శ్రీనివాస్, దుంపనబోయిన శ్రీనివాస్, యాముసాగర్, జిమ్ వేణు, చందు గౌడ్, సుశాంత్, తౌఫిక్, బిల్లా వెంకట్, చోటు, రఘు, ఉలిపి శ్యామ్, వెంకటేష్ యాదవ్, సంపత్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని రాహుల్ గాంధీ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు..



## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

కుత్బుల్లాపూర్ జూన్ 19(వాయిస్ టుడే): భారతదేశమే తన కుటుంబంగా భావిస్తూ, దేశ అభివృద్ధి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన కుటుంబ వారసత్వాన్ని కొనసాగిస్తున్న నాయకుడు రాహుల్ గాంధీ మంచితనం తన కులంగా, త్యాగం తన మతంగా భావిస్తూ, అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణమే లక్ష్యంగా నిరంతరం ప్రజల కోసం కృషి చేస్తున్న భావి భారత ప్రధాని, యువనేత రాహుల్ గాంధీ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో, బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాహుల్ గాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు ముత్యం రెడ్డి, బియ్యని శివ కుమార్, డీసీసీ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని రాహుల్ గాంధీ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. దేశ ప్రజల సంక్షేమం, సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం ఆయన చేస్తున్న కృషిని కొనియాడుతూ, ఆయనకు దీర్ఘాయుష్షు, మంచి ఆరోగ్యం కలగాలని ఆకాంక్షించారు.



## ఘనంగా నాగారం డివిజన్‌లో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

నాగారం, జూన్ 19:-(వాయిస్ టుడే): నాగారం డివిజన్‌లో లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద కేక్ కటింగ్ కార్యక్రమంతో పాటు జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తల ఉత్సాహభరితంగా పాల్గొనడంతో కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం కోసం ఐక్యంగా పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

వాయిస్ ఆఫ్ ప్రజలు
హైదరాబాద్
శనివారం 20 జూన్ 2026

# ఎంపీ వద్దిరాజు విజ్ఞప్తులకు కేంద్రం సానుకూల స్పందన

## భద్రాద్రి అభివృద్ధికి ఎయిమ్స్, గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు, రైల్వే డివిజన్ ప్రతిపాదనలపై పరిశీలన



న్యూఢిల్లీ/హైదరాబాద్, జూన్ 19:లిలి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమగ్రాభివృద్ధికి సంబంధించి రాజ్యసభ సభ్యులు, బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర చేసిన విజ్ఞప్తులపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ (ఎయిమ్స్), గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం, రైల్వే డివిజన్ ఏర్పాట్ల అవసరాన్ని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఇటీవల రాజ్యసభ జీరో అవర్‌లో ప్రస్తావించారు. అనంతరం ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, పౌర విమానయాన, రైల్వే శాఖల మంత్రులకు సమగ్ర వివరాలతో వినతిపత్రాలు సమర్పించారు.

ఈ ప్రతిపాదనలను పరిశీలించిన సంబంధిత మంత్రిత్వ శాఖలు సానుకూలత వ్యక్తం చేస్తూ శుక్రవారం ఎంపీ వద్దిరాజుకు లిఖితపూర్వకంగా సమాధానం పంపాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను పారిశ్రామిక, ఇంధన, లాజిస్టిక్స్ కేంద్రంగా అభివృద్ధి చేయాలన్న ఎంపీ సూచనలు, సలహాలను కేంద్రం గుర్తించినట్లు లేఖల్లో పేర్కొన్నాయి. తన వినతిపత్రంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, దేశ ఇంధన అవసరాలకు కీలకమైన బొగ్గు ఉత్పత్తిని సింగరేణి సంస్థ అందిస్తోందని, కొత్తగూడెం దాని ప్రధాన కేంద్రంగా ఉందని వివరించారు. అలాగే దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధి చెందిన భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి క్షేత్రం ఈ జిల్లాలోనే ఉందని, దక్షిణ గంగా అని పిలువబడే గోదావరి నది జిల్లా గుండా ప్రవహిస్తోందని పేర్కొన్నారు. అదేవిధంగా 1932లో ప్రారంభమైన కొత్తగూడెం (భద్రాచలం రోడ్) రైల్వే స్టేషన్‌కు శతాబ్ది సమీపిస్తున్న నేపథ్యంలో దీనిని రైల్వే డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని కోరారు. అలాగే ఈ మార్గాన్ని భద్రాచలం మీదుగా ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్, ఒడిశాలోని మల్కాన్‌గిరి వరకు విస్తరిస్తే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు నాలుగు రాష్ట్రాలకు భద్రాద్రి జిల్లా కీలక రవాణా కేంద్రంగా మారుతుందని సూచించారు.

రైల్వే డివిజన్, ఎయిమ్స్, గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాల ఏర్పాటుపై ఎంపీ చేసిన ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమలు, ఎలక్ట్రానిక్స్ మరియు ఐటీ శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కు లేఖ రాసి స్పందించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలపై కేంద్రం సానుకూలంగా స్పందించడం స్థానిక ప్రజల్లో ఆశాభావాన్ని పెంచిందని బీఆర్ఎస్ వర్గాలు పేర్కొన్నాయి.



## రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ

నాచారం (వాయిస్ టుడే): కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్సిళ్లు, రబ్బర్లు, బిస్కెట్లు పంపిణీ చేయడంతో పాటు కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పిల్లల్లో ఆనందాన్ని నింపడంతో పాటు విద్యాభివృద్ధికి ప్రోత్సాహం అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మమేకమైన నాయకులు వారికి శుభాకాంక్షలు తెలియజేసి, విద్యలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రాంతీయ రవాణా సంస్థ సభ్యుడు సురేష్ లాల్ నేతికర్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు కిట్టు తార్నాకతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సేవా కార్యక్రమాల ద్వారా రాహుల్ గాంధీ జన్మదినాన్ని నిర్వహించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు.



## సాయికృష్ణ కుటుంబాన్ని పరామర్శించిన వంగవీటి ఆశ కిరణ్

### నిజాలు వెలుగులోకి వచ్చే వరకు పోరాటం కొనసాగిస్తామని హామీ

విజయవాడ, జూన్ 19 : కృష్ణలంకలో అదృశ్యమైన సాయికృష్ణ కుటుంబాన్ని వంగవీటి ఆశ కిరణ్, రాధా రంగా మిత్ర మండలి సభ్యులు పరామర్శించారు. సాయికృష్ణ నివాసానికి వెళ్లిన వారు కుటుంబ సభ్యులను కలిసి ఘటనకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సాయికృష్ణ అదృశ్యమైన ఘటనపై కుటుంబ సభ్యుల నుంచి పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్న వంగవీటి ఆశ కిరణ్, ఈ కేసు విషయంలో పోలీసులు వ్యవహరించిన తీరుపై కూడా ఆరా తీశారు. అనంతరం మాట్లాడుతూ, ఈ క్లిష్ట సమయంలో రాధా రంగా మిత్ర మండలి బాధిత కుటుంబానికి అండగా నిలుస్తుందని తెలిపారు. సాయికృష్ణ అదృశ్యమైన ఘటనకు సంబంధించిన పూర్తి నిజాలు వెలుగులోకి వచ్చి, కుటుంబానికి న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని పేర్కొన్నారు. ఈ విషయంలో సంబంధిత అధికారులు పూర్తి స్థాయిలో దర్యాప్తు నిర్వహించి వాస్తవాలను వెలికితీయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాధా రంగా మిత్ర మండలి సభ్యులు, స్థానిక నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.




## రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన కూకట్‌పల్లి కాంగ్రెస్ నాయకులు

కూకట్‌పల్లి, జూన్ 19(వాయిస్‌టుడే): కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం శ్రీ హేమ దుర్గా భవన్‌లో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దేశంలో ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ, సామాజిక న్యాయం, యువత సాధికారత కోసం ఆయన చేస్తున్న కృషిని నాయకులు కొనియాడారు. కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని, రాహుల్ గాంధీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు పిలుపునిచ్చారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేసి జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ సభ్యులు, టెంపుల్ కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, మైనారిటీ విభాగం, ఎస్సీ సెల్, బీసీ సెల్, సేవాదళ్, సోషల్ మీడియా ప్రతినిధులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రజాసేవ పట్ల ఆయన నిబద్ధత, యువతకు అందిస్తున్న ప్రేరణ స్ఫూర్తిదాయకమని నాయకులు పేర్కొన్నారు.



## ఖైతలాపూర్‌లో దుర్గామాత పుట్ట గుడి ధ్వంసం ఘటనపై ఆందోళన వ్యక్తం చేసిన మాజీ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్

కూకట్ పల్లి : జూన్ 19(వాయిస్ టుడే): ఖైతలాపూర్ గ్రౌండ్స్‌లోని సర్వే నంబర్ 911లో ఉన్న దుర్గామాత పుట్ట గుడి ధ్వంసం ఘటనపై మూసాపేట్ మాజీ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గత నాలుగు తరాలుగా గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్న ఈ పుణ్యక్షేత్రం గుర్తుతెలియని వ్యక్తుల చేత ధ్వంసానికి గురైనట్లు సమాచారం అందడంతో ఆయన ఘటనాస్థలాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ, ఖైతలాపూర్ గ్రామ ప్రజలకు దుర్గామాత పుట్ట గుడి ఎంతో ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రాధాన్యత కలిగినదని తెలిపారు. ప్రతి ఏడాది బోనాల పండుగను ఈ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించడంతో పాటు, ఇతర దేవాలయాల్లో జరిగే కళ్యాణోత్సవాల కోసం కూడా ఇక్కడి పుట్ట గుడి మట్టిని తీసుకెళ్లే సంప్రదాయం కొనసాగుతోందని పేర్కొన్నారు.

ఇలాంటి పవిత్ర స్థలాన్ని కొందరు గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం బాధాకరమని ఆయన అన్నారు. గుడి పరిసర ప్రాంతంలో వాహనం సంచరించిన ఆనవాళ్లు కనిపిస్తున్నాయని, కారుతో పలుమార్లు గుడి చుట్టూ తిరుగుతూ నిర్మాణాన్ని ధ్వంసం చేసినట్లు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలనలు ప్రారంభించినట్లు మహేందర్ వెల్లడించారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి, బాధ్యులను గుర్తించి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మతపరమైన భావోద్వేగాలను దెబ్బతీసే ఇటువంటి ఘటనలను ప్రభుత్వం, పోలీసులు అత్యంత సీరియస్‌గా పరిగణించాలని కోరారు. ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన స్థానిక హిందూ సమాజ ప్రతినిధులు, నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠిన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ఐలయ్య, పిల్లి మధుసూదన్, కృష్ణ యాదవ్, ధనరాజు, రాము, ప్రశాంత్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, బైండ్ల రవి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## గోషామహల్‌లో బీఆర్ఎస్ బూత్ కమిటీల ఏర్పాటు

### -- 235 బూత్‌లకు 470 మంది కార్యకర్తల నియామకం




హైదరాబాద్, జూన్ 19(వాయిస్ టుడే): గోషామహల్ నియోజకవర్గంలో భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా కీలక అడుగు పడింది. నియోజకవర్గంలోని 235 బూత్‌లలో బూత్ స్థాయి కమిటీలను ఏర్పాటు చేస్తూ, ఒక్కో బూత్‌కు ఇద్దరి చొప్పున మొత్తం 470 మంది కార్యకర్తలను నియమించారు. ఎటువంటి వివాదాలకు తావులేకుండా, అత్యంత పారదర్శకంగా ఈ ప్రక్రియను పూర్తి చేసినట్లు పార్టీ నాయకులు వెల్లడించారు. ఈ కార్యక్రమం నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆర్.వి. మహేందర్ కుమార్, జి. నాగేందర్ గౌడ్ నేతృత్వంలో నిర్వహించబడింది. సమావేశంలో బీఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జి. యాదగిరి, మహ్మద్ ఈసా, సునీల్ సింగ్, బాల్ ముకుంద్, శైలేష్, వినోద్ భాయ్, సందీప్ తదితర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియ, ఓటర్లలో అవగాహన కల్పించడం, ఓటరు నమోదులో ఎదురవుతున్న సమస్యలు, గరిష్ట స్థాయిలో ఓటర్ల భాగస్వామ్యాన్ని పెంచే మార్గాలపై విస్తృతంగా చర్చించారు. ప్రతి అర్హత కలిగిన ఓటరును సంప్రదించి, రివిజన్ ప్రక్రియలో పూర్తి సహకారం అందించాలని నాయకులు కార్యకర్తలకు సూచించారు. అలాగే క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకలాపాలను మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు.

రాజాసింగ్‌పై ఆర్.వి. మహేందర్ కుమార్ విమర్శలు

సమావేశంలో మాట్లాడిన ఆర్.వి. మహేందర్ కుమార్, గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌పై విమర్శలు గుప్పించారు. రాజాసింగ్ దేవుళ్లు, హిందూ మతం పేరుతో రాజకీయాలు చేస్తున్నారని, నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రాబోయే రోజుల్లో గోషామహల్‌లో బీఆర్ఎస్ పార్టీ తన సత్తా చాటుతుందని, భవిష్యత్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధిస్తారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే రానున్న బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ యాదవ్, బద్రి, అమర్, నవీన్ వర్మ, సంజయ్ సింగ్, సునీల్ సింగ్, రాజేందర్, జగదీష్ గుప్తా, విక్కీ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసేన తెలంగాణ రాష్ట్ర కార్యాలయం ప్రారంభం

### హైదరాబాద్‌లో ఘనంగా ప్రారంభోత్సవం.. పవన్ కల్యాణ్‌తో గడల శ్రీనివాస్ రావు భేటీ



హైదరాబాద్, జూన్ 19: వాయిస్ టుడే : జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయం ప్రారంభోత్సవం హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకుడు గడల శ్రీనివాస్ రావు హాజరై, పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం నాయకులు, కార్యకర్తలతో కలిసి పార్టీ భవిష్యత్ విస్తరణ, సంస్థాగత బలోపేతంపై చర్చలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గడల శ్రీనివాస్ రావు, పవన్ కల్యాణ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణలో పార్టీ కార్యకలాపాలను మరింత విస్తరించేందుకు అవసరమైన వ్యూహాలపై కూడా నేతలు చర్చించినట్లు సమాచారం. కార్యక్రమానికి భారీ సంఖ్యలో కార్యకర్తలు హాజరై ఉత్సాహభరిత వాతావరణాన్ని సృష్టించారు. తెలంగాణలో జనసేన పార్టీని బలోపేతం చేయడానికి ఈ కార్యాలయ ప్రారంభం కీలక మైలురాయిగా నిలుస్తుందని నాయకులు అభిప్రాయపడ్డారు.




## మున్నూరుకాపు విద్యార్థి వసతిగృహం సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగింపు

హైదరాబాద్ ; జూన్ 19;(వాయిస్ టూ డే): కిమ్స్ సన్ షైన్ సహకారంతో ప్రముఖ కార్డియాలజీ నిపుణులు డా. శ్రీధర్ కస్తూరి, డా.కషీఫ్ ప్రత్యేక వైద్యులతో కలిసి కాచిగూడ లోని మున్నూరుకాపు విద్యార్థి వసతిగృహంలో ఉచిత కార్డియాక్ క్యాంపును నిర్వహించారు. ఈ శిబిరంలో ఈవో రాజన్న మరియు వ్యవస్థాపక ట్రస్టీల కుటుంబ సభ్యులు దడువై రాఘవేందర్, ఏనుగుల మాణిక్ ప్రభు, ఆకుల పాండురంగారావు, దడువై రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు. గుండె సంబంధిత వ్యాధులపై వైద్య నిపుణులు సలహాలు సూచనలు అందించారు. జబ్బు వచ్చాక బాధపడడం కన్నా ముందస్తు అవగాహనతో చాలా వరకు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వైద్యులు వివరించారు.

ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. కులమతాలకు అతీతంగా అనేక వర్గాల ప్రజలకు సేవ చేసే ఈ శిబిరాలను ముందుకు తీసుకెళ్లాలని ఉద్దేశంతో, విద్యా, సామాజిక సంక్షేమంతో పాటు వైద్యపరమైన లక్ష్యాలను కూడా కలిగి ఉన్న ట్రస్ట్‌కు కట్టుబడి ఈ శిబిరాలను నిర్వహిస్తుందన్నారు. దేవాదాయ శాఖ మద్దతుతో మరిన్ని శిబిరాలను నిర్వహిస్తుందని తెలిపారు. ట్రస్ట్ లక్ష్యాలకు అనుగుణంగా అందించబోయే సేవలకు, వ్యవస్థాపక ట్రస్టీల కుటుంబ సభ్యులు, సీనియర్ సభ్యులకు తమ పూర్తి సహకారాన్ని అందిస్తామని హామీ వారు తెలిపారు.

# "శపథ్" లక్ష్యం "డ్రగ్ ఫ్రీ -- యంగ్ ఇండియా"

## అగర్వాల్ సమాజ్ తెలంగాణ

హైదరాబాద్, జూన్ 19: యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడే లక్ష్యంతో "శపథ్" -- అవర్ మిషన్, అవర్ రెస్పాన్సిబిలిటీ" పేరిట "డ్రగ్ ఫ్రీ -- యంగ్ ఇండియా" సామజిక ఉద్యమాన్ని అగర్వాల్ సమాజ్, తెలంగాణ ఆధ్వర్యంలో ఈ నెల 21 న ప్రారంభిస్తున్నామని "శపథ్" నిర్వహణ కమిటీ అధ్యక్షులు రామ్ నివాస్ బన్సల్, ప్రాజెక్ట్ డైరెక్టర్ దేవేంద్ర శాస్త్రి లు తెలిపారు. హైదరాబాద్, బషీర్ బాగ్, దేశోద్ధారక భవన్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు "శపథ్"

గోడ పత్రికను ఆవిష్కరించి మాట్లాడుతూ రోజురోజుకు యువతలో పెరుగుతున్న మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు సమిష్టి కృషి అవసరమని భావించి ఈ నెల 21 న హైదరాబాద్, నౌబత్ పహాడ్, భాస్కర ఆడిటోరియంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ పోలీస్ శాఖ, ఈగల్ ఫోర్స్ సహకారంతో పెద్దఎత్తున "డ్రగ్ ఫ్రీ -- యంగ్ ఇండియా" "శపథ్" సామజిక ఉద్యమాన్ని ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఈ ఉద్యమాన్ని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభిస్తారని, రాష్ట్ర బిసి సంక్షేమం సలహాదారు వి. హనుమంత్ రావు ఆత్మీయ




అతిథిగా, అగర్వాల్ సమాజ్ ముఖ్య సలహాదారు, మాజీ ఎంపీ గిరీష్ కుమార్ సంఘీ, ఎమ్మెల్యే టి. శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర డిజిపి సి.వి. ఆనంద్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా గౌరవ అతిథిలుగా పాల్గొంటారని, వీరితోపాటు తెలంగాణ అంటి నార్కోటిక్స్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్య కీలకోపన్యాసం చేస్తారని వారు వెల్లడించారు. యువత, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సామాజిక సంస్థలు, వైద్య నిపుణులు, చట్ట అమలు సంస్థలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి మాదకద్రవ్యాల వ్యతిరేక ఉద్యమాన్ని బలోపేతం చేయడమే "శపథ్" ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఇందుకోసం విద్యాసంస్థలు, రాష్ట్రంలోని పట్టణాల కూడళ్లలో విధి నాటకాలు, ర్యాలీలు నిర్వహించి యువత డ్రగ్స్ బారిన పడకుండా కాపాడుతామన్నారు. "శపథ్" కేవలం ఒక ప్రచారం మాత్రమే కాదు, ప్రజల భాగస్వామ్యంతో ముందుకు సాగే సామాజిక ఉద్యమం. యువతను వ్యసనాల నుంచి దూరం చేసి కుటుంబ విలువలు, సామాజిక బాధ్యతల వైపు మళ్లించడమే మా సంకల్పం వారు వెల్లడించారు. ఈ సమావేశంలో "శపథ్" పబ్లిక్ రిలేషన్స్ డైరెక్టర్ సునీల్ అగర్వాల్, సలహాదారులు రాజీవ్ అగర్వాల్, విశాల్ కేడియా, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ అనిల్ సింగ్, ప్యాట్రన్లు అనిరుధ్ గుప్తా, నరేంద్ర గోయల్ తదితరులు పాల్గొన్నారు.




## కడిపికొండలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

కాజీపేట, వాయిస్ టుడే: కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం కడిపికొండలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు,మాజీ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్కూరి రమేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు,సామాన్య ప్రజల హక్కుల కోసం రాహుల్ గాంధీ నిరంతరం పోరాడుతున్నారని కొనియాడారు. ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు నర్మెట వెంకటరమణ గౌడ్,మాజీ పీఏసీఎస్ వైస్ చైర్మన్ గంగుల శ్రీనివాస్ రెడ్డి,కాజీపేట మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు రామ్,మాజీ కార్పొరేటర్ బస్కె శ్రీలేఖ కృష్ణ,జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కట్కూరి రేవంత్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు పైడిపాల శ్రీనివాస్,బస్కె రవి,అబ్దుల్ సమ్మద్,నాగపురి రాజయ్య గౌడ్,నర్మెట వేణుగోపాల్, దామెరుప్పల కోటేశ్వర్,ఇల్లందుల సంతోష్,రుద్రోజు సంపత్,నాయిని యాదగిరి,కంకణాల సాయి ప్రేమ్ రెడ్డి, బుర్ర మధు,ఎదునూరి రాంచందర్,కన్నెబోయిన శంకర్,దామెరుప్పల హరిచందర్, కన్నెబోయిన సమ్మయ్య,వినోద్,ప్రశాంత్,నోటంకి సతీష్,నోముల దీపక్,శివ తదితరులు పాల్గొన్నారు.



యాదాద్రి భువనగిరి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ ఆకాంక్ష్ యాదవ్ ఐపీఎస్ కు జన్మదినోత్సవ సందర్భంగా భువనగిరి మున్సిపల్ చైర్ పర్సన్ తంగేళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ పుష్పగుచ్ఛం అందజేసి..శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న దృశ్యం.

– (యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే ప్రతినిధి)

## ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో శుభ్రత శుచి ప్రతి ఒక్కరూ పాటించి ఆరోగ్యవంతులుగా ఎదగండి

**– భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్**



(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే ప్రతినిధి ):– పట్టణ పురపాలక సంఘం పరిధిలో శుక్రవారం రోజు ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో భాగంగా భువనగిరి మున్సిపల్ చైర్ పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి పట్టణంలోని వివిధ వార్డులలోని పాత గోళాల యందు సాంపి ఉండడం వల్ల ప్లాస్టిక్ డబ్బాలలో టైర్ల గ్లాసులల్ల ఉన్న అన్ని మురికి నీటిని పడవేయడం జరిగింది. ఏ రోజు నీటిని, ఆ రోజూ మాత్రమే వాడుకోవాలని, కలుషితమైన నీటిని వాడడం వల్ల ప్రజలకు తీవ్ర అనారోగ్య పరిస్థితులు ఏర్పడతాయని, ఆ దోమలు మురికి నీరు గోలాల్లో దోమలు గుడ్లు పెట్టి లాలాగా ఏర్పాడి ఆ ప్రాంతంలో ఉన్న ప్రజలను కలవడం వల్ల మలేరియా డెంగ్యూ టైఫాయిడ్ వంటి విష పూరితమైన జ్వరాలు వస్తాయి. కాబట్టి ప్రజలందరూ జాగ్రత్తగా ఉండి ప్రభుత్వము డాక్టర్లు వైద్య బృందం ఇచ్చిన సలహాలను పాటించి ప్రజలు అనారోగ్యం పాలు కాకుండా తమని తామే రక్షించుకోవాలని మరియు జ్వరాలు దగ్గు. జలుబు రాకుండా చూసుకోవాలని ప్రజలకు తెలియచేసినారు. అంతేకాకుండా పట్టణంలో అక్కడక్కడ ఉన్నటువంటి మురికి కుంటలల్లో ఆయిల్ బాల్స్ కూడా వేయడం జరిగిందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె. చంద్ర ప్రకాష్ రెడ్డి,వార్డు కౌన్సిలర్ పొలిశెట్టి అనిల్ కుమార్, బొంతల నర్సింగ్ రావు అదికారులు, మహిళలు, నాయకులు సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

## బీసీ హాస్టల్ ను ఎత్తివేయద్దు : బీసీ జేఏసీ డిమాండ్




కరీంనగర్,జూన్ 19(వాయిస్ టుడే): పట్టణంలోని పాఠశాల స్థాయి బీసీ విద్యార్థుల వసతి గృహాన్ని ఎత్తివేసేందుకు అధికారులు కుట్ర పన్నుతున్నారని,వెంటనే ఆ చర్యలు విరమించుకోవాలని బీసీ సంఘాల జేఏసీ అధికారులను డిమాండ్ చేశారు.వసతి గృహాన్ని జేఏసీ నాయకులు కేశిపెద్ది శ్రీధర్ రాజు, దొగ్గలి శ్రీధర్,మాదాసు సంజీవ్, మియాపురం రవీంద్ర చారి సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 15 పాఠశాలలు వసతి గృహాలు ప్రారంభం కాగా నగరంలోని పాఠశాల స్థాయి బీసీ వసతి గృహాన్ని అధికారులు ఇప్పటికీ తెరవలేదని అధికారులను నిలదీయగా ఇక్కడ విద్యార్థులు రావడంలేదని అందుకే మూసివేస్తున్నామని చెప్పారన్నారు. ఇప్పటికే ఉన్న 30 మంది విద్యార్థులను వసతి గృహానికి రావద్దని,నూతన అడ్మిషన్లను తీసుకోవడం లేదని సంఘ నేతలు మండిపడ్డారు.ఇప్పటికైనా అధికారులు మేల్కొని వసతి గృహానికి అధికారులను నియమించి విద్యార్థులకు అడ్మిషన్లు ఇవ్వాలని డిమాండు చేశారు.

# స్మిత కోటేష్ గౌడ్ తార్నాక డివిజన్ వ్యాప్తంగా విస్తృతమైన ఓటరు అవగాహన, ధృవీకరణ ప్రచారం

నాచారం (వాయిస్ టుడే): సికింద్రాబాద్ ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ స్పీకర్ టి. పద్మారావు గౌడ్ మార్గదర్శకత్వంలో, అర్హులైన పౌరులు ఓటర్ల జాబితాలో సక్రమంగా నమోదు అయ్యేలా, ఓటర్ల రికార్డులు కచ్చితంగా, తాజాగా ఉండేలా చూసే లక్ష్యంతో, సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు మురారి స్మిత కోటేష్ గౌడ్ తార్నాక డివిజన్ వ్యాప్తంగా విస్తృతమైన ఓటరు అవగాహన, ధృవీకరణ ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా, మురారి స్మిత కోటేష్ గౌడ్ డివిజన్‌లోని నివాస కాలనీలు, వీధులు, సందులతో సహా పలు ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి పర్యటిస్తున్నారు.ప్రచార కార్యక్రమం సందర్భంగా, ఆమె నేరుగా సంభాషించింది

నివాసితులకు, వారికి అవగాహన కల్పించడం గురించి నిర్వహించారు.ప్రాముఖ్యత సరైన ఓటరు సమాచారం మరియు క్రియాశీల భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తుంది. ఎన్నికల సవరణ ప్రక్రియలో. ఈ ప్రచారం ఓటరు గుర్తింపు వివరాలను ధృవీకరించడం, అర్హులైన పౌరులకు వారి నమోదు స్థితిని తనిఖీ చేయడంలో సహాయం చేయడం, మరియు ఎన్నికల రికార్డులలోని తప్పులను సరిదిద్దడానికి లేదా వ్యక్తిగత సమాచారాన్ని నవీకరించడానికి అవసరమైన విధానాలలో నివాసితులకు మార్గనిర్దేశం చేయడంపై దృష్టి సారించింది. మొదటిసారి ఓటు వేస్తున్న వారికి, వయోవృద్ధులకు, మరియు వివరాలు సవరించాల్సిన వారికి ప్రత్యేక శ్రద్ధ ఇవ్వబడింది. ఓటు వేయడానికి అర్హత ఉన్న



ప్రతి పౌరుడు తన ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకోవాలి. ఖచ్చితమైన ఓటరు రికార్డులను నిర్వహించడం అనేది ఒక సామూహిక బాధ్యత, ఇది సహాయపడుతుంది.

**ఎన్నికల ప్రక్రియ యొక్క సమగ్రతను కాపాడాలి: మురారి స్మిత కోటేష్ గౌడ్**

ఈ కార్యక్రమంలో మురారి స్మిత కోటేష్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలను బలోపేతం చేయడానికి, న్యాయమైన ప్రాతినిధ్యాన్ని కల్పించడానికి కచ్చితమైన, సమగ్రమైన ఓటర్ల జాబితాలు అత్యవసరం అని అన్నారు. పౌరులు తమ ఓటరు వివరాలను క్రమం తప్పకుండా సరిచూసుకోవాలని, ఏవైనా తేడాలుంటే వెంటనే ఎన్నికల సంఘం అధికారులకు తెలియజేయాలని ఆమె కోరారు. ఈ డివిజన్ వ్యాప్తంగా నివాసితులు ఈ చొరవను స్వాగతించారు మరియు వారి ఇంటి వద్దకే వచ్చి అందించిన వ్యక్తిగత సహాయాన్ని అభినందించారు. ఓటరు నమోదు ప్రక్రియలపై మెరుగైన అవగాహన కల్పించడానికి ఈ ప్రచారం తమకు సహాయపడిందని చాలామంది అన్నారు.సులభంగా ధృవీకరణలు.రాబోయే రోజుల్లో డివిజన్‌లోని ఇతర ప్రాంతాల్లో కూడా ఓటర్లను చేరుకునే కార్యక్రమం కొనసాగనుంది. ఇందులో భాగంగా, అర్హత ఉన్న ఏ ఓటరు కూడా ఓటర్ల జాబితాలో చోటు దక్కించుకునేలా వాలంటీర్లు, పార్టీ కార్యకర్తలు నివాసితులకు సహాయం చేయనున్నారు.

## నారాయణగూడలో శివసేన పార్టీ జెండా ఆవిష్కరణ

హైదరాబాద్,జూన్ 19: శివసేన (యుబిటి) పార్టీ 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం నారాయణగూడ లోని పార్టీ నగర కార్యాలయం వద్ద పార్టీ జెండాను గ్రేటర్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గౌటే గణేష్ ఎగురవేశారు. ఈ సందర్భంగా పార్టీ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం క్రమశిక్షణగల సైనికుల వలే పనిచేస్తున్న పార్టీనేతలు, ప్రముఖులను ఆయన పూలమాలలతో అభినందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... హిందూ ధర్మ సంస్థాపనే లక్ష్యంగా శివసేన పార్టీ పోరాడుతుందని అన్నారు. చత్రపతి శివాజీ మహారాజ్ ఆశయ సాధన కోసం బాల్ థాకరే మార్గదర్శనంలో తెలంగాణలో శివసేన పార్టీ పనిచేస్తోందని అన్నారు. శివాజీ ధైర్యసాహసాలు నేటి యువతకు ఆదర్శనీయమని ఆయన పేర్కొన్నారు. హిందుత్వం కోసం పోరాడే పార్టీ శివసేన మాత్రమేనని అన్నారు. హిందూ దేవాలయాలపై, హిందుత్వంపైన ఎక్కడ దాడి జరిగినా శివసేన పార్టీ ముందుంటుందని అన్నారు. శివసేన పార్టీ కుటుంబ పార్టీ కాదని, బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పార్టీ పోరాటం చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వికాస్ ఠాకూర్, మహేష్ కుమార్, వంశీధర్, అనుదీప్, గోపాల్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఓరుగల్లుకు టీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల కవిత రాక

**జెండా పండుగ, పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవానికి భారీ ఏర్పాట్లు**



హనుమకొండ, జూన్ 19: తెలంగాణ ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా విస్తృత పర్యటనలు కొనసాగిస్తున్న తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధినేత కల్వకుంట్ల కవిత నేడు(శనివారం) ఉమ్మడి వరంగల్ జిల్లాకు రానున్నారు. సింగరేణి బాయి బాట కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే పలు జిల్లాల్లో పర్యటిస్తున్న కవిత, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటూ ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగుతున్నారు. ఈ నేపథ్యంలో వరంగల్, హనుమకొండ, పరకాల ప్రాంతాల్లో నిర్వహించనున్న "టీఆర్ఎస్ జెండా పండుగ" కార్యక్రమంలో టిఆర్ఎస్ చీఫ్ కవిత ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు.

టీఆర్ఎస్ వరంగల్, హనుమకొండ జిల్లాల ఇన్‌చార్జి లయన్ డాక్టర్ వెంకటేశ్వర్ రావు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఘన స్వాగత ఏర్పాట్లు చేపట్టాయి. కవిత పర్యటన సందర్భంగా పార్టీ జెండాలు, భారీ ర్యాలీలు, స్వాగత కార్యక్రమాలతో జిల్లాను పసుపు మయం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సన్నాహాలు చేస్తున్నారు. అదేవిధంగా హనుమకొండ బాల సముద్రం ప్రెస్ క్లబ్ సమీపంలో టిఆర్ఎస్ రాష్ట్ర నేత డా. నడిపెల్లి వెంకటేశ్వర్ రావు నేతృత్వంలో నూతనంగా ఏర్పాటు చేసిన టీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని కల్వకుంట్ల కవిత ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమం పార్టీ విస్తరణలో మరో కీలక ఘట్టంగా నిలవనుందని నాయకులు పేర్కొన్నారు.

ఓరుగల్లు షెడ్యూల్

ఉ॥ 7:00 గంటలకు 5 ఇంక్లైన్ మైన్ వద్ద గేట్ మీటింగ్, భూపాలపల్లి

1 ఉ॥ 8:00 భూపాలపల్లి ఏరియా ఆసుపత్రి సందర్శన

ఉ॥ 10:00 టీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ, బస్టాండ్ రోడ్, భూపాలపల్లి

ఉ॥ 11:30 టీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ, పరకాల బస్టాండ్

మ॥ 12:30 టీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ, పోచమ్మ మైదాన్, వరంగల్ ఈస్ట్

మ॥ 1:00 కాకతీయ యూనివర్సిటీ ఎస్ ఐ డి సి వద్ద టీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ

1 మ॥ 1:30 వరంగల్ వెస్ట్ టీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం,జెండా ఆవిష్కరణ – బాలసముద్రం రోడ్

ఈ సందర్భంగా వరంగల్, హనుమకొండ జిల్లాల ఇన్‌చార్జి లయన్ డాక్టర్ వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ.. టీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల కవిత పర్యటనను విజయవంతం చేయడానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపు నిచ్చారు.

## కొరటపల్లి గ్రామ పంచాయతీకి జాతీయ స్థాయిలో ప్రథమ స్థానం



భారత ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన "ఆత్మనిర్భర్ మహిళా పంచాయత్" పోటీలలో, కొరటపల్లి గ్రామ పంచాయతీ దేశవ్యాప్తంగా ప్రథమ స్థానం సాధించి అరుదైన ఘనతను అందుకుంది. సుమారు 2.6 లక్షల గ్రామ పంచాయతీల మధ్య జరిగిన ఈ ప్రతిష్టాత్మక పోటీలో కొరటపల్లి అగ్రస్థానాన్ని దక్కించుకోవడం గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. మహిళల స్వావలంబన, జీవనోపాధి అవకాశాల పెంపు, స్వయం సహాయక సంఘాల బలోపేతం, అలాగే సామాజిక అభివృద్ధి రంగాల్లో గ్రామం సాధించిన ప్రగతిని గుర్తిస్తూ ఈ అవార్డును ప్రకటించారు. ఈ సందర్భంగా కొరటపల్లి గ్రామ సర్పంచ్ మేకల మహేశ్వరి ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ, ఈ విజయం ఒక్కరి కృషి ఫలితం కాదని, గ్రామంలోని ప్రతి మహిళా అంకితభావం, శ్రమ వల్లే సాధ్యమైందని తెలిపారు. గ్రామంలోని ప్రతి మహిళకు ఆమె హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, మహిళల ఆర్థిక మరియు సామాజిక సాధికారత కోసం మరింత కృషి కొనసాగిస్తామని చెప్పారు. ఈ విజయం కొరటపల్లి గ్రామానికే కాకుండా, గ్రామీణ మహిళల శక్తి మరియు సామర్థ్యానికి జాతీయ స్థాయిలో లభించిన గుర్తింపుగా నిలుస్తుందని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు, మహిళా సంఘాల సభ్యులు, ప్రజాప్రతినిధులు ఈ విజయాన్ని హర్షిస్తూ సర్పంచ్ గారికి అభినందనలు తెలిపారు.



## డీసీసీ కార్యాలయంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

హనుమకొండ, వాయిస్ టుడే: కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ 56వ జన్మదిన వేడుకలను హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజాస్వామ్య పరిరక్షణ, బలహీన వర్గాల హక్కుల కోసం రాహుల్ గాంధీ నిరంతరం పోరాడుతున్న నాయకుడని కొనియాడారు. భారత్ జోడో యాత్ర దేశ రాజకీయాల్లో కొత్త అధ్యాయానికి నాంది పలికిందన్నారు. భవిష్యత్తులో రాహుల్ గాంధీ దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలని ఆకాంక్షించారు.




## ఎక్మోతో ఊపిరితిత్తుల మార్పిడి.. ప్రాణాపాయ రోగులకు నూతన ఆశలు

### దాత అవయవం లభించే వరకు ఎక్మో ప్రాణాధారం: డాక్టర్ తపస్వి కృష్ణ

కరీంనగర్, జూన్ 19: (వాయిస్ టుడే) : తీవ్రమైన శ్వాసకోశ సమస్యలు, చివరి దశ ఊపిరితిత్తుల వ్యాధులతో ప్రాణాపాయ స్థితికి చేరుకున్న రోగులను కాపాడటంలో 'ఎక్మో' (ఎక్స్ట్రాకార్పోరియల్ మెంబ్రేన్ ఆక్సిజినేషన్) విధానం కీలక పాత్ర పోషిస్తోందని యశోద హాస్పిటల్స్ కన్సల్టెంట్ ట్రాన్స్ప్లాంట్ పల్మనాలజిస్ట్ డాక్టర్ తపస్వి కృష్ణ కాత్రగడ్డ తెలిపారు. కరీంనగర్లోని యశోద హాస్పిటల్స్ శాఖలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ఊపిరితిత్తులు పూర్తిగా దెబ్బతిన్న రోగులకు దాత అవయవం లభించే వరకు ఎక్మో ప్రాణాధారంగా పనిచేస్తుందని వివరించారు. చివరి దశ ఇంటర్స్టీషియల్ లంగ్ డిసీజ్ (ఐఎల్డీ) లేదా తీవ్రమైన శ్వాసకోశ వైఫల్యంతో బాధపడుతున్న రోగులకు 'వెనో-వీనస్ ఎక్మో' ద్వారా శరీరం వెలుపలే రక్తానికి ఆక్సిజన్ అందించి, కార్బన్ డయాక్సైడ్ను తొలగించి మళ్లీ శరీరంలోకి పంపుతారని తెలిపారు.

ఈ విధానం ఊపిరితిత్తుల మార్పిడికి ముందు రోగుల ప్రాణాలను నిలబెట్టడంలో అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఎక్మో సపోర్ట్పై ఉన్న రోగులకు డబుల్ లంగ్ ట్రాన్స్ప్లాంటేషన్ చేయడం అత్యంత సంక్లిష్టమైన ప్రక్రియ అని, వైద్యులు, అనస్థీషియా నిపుణులు, ఐసీయూ బృందం సమన్వయంతో మాత్రమే ఇది విజయవంతమవుతుందని చెప్పారు. శస్త్రచికిత్స అనంతరం ప్రత్యేక క్రిటికల్ కేర్, సమర్థవంతమైన రిహాబిలిటేషన్ ద్వారా రోగులు తిరిగి సాధారణ జీవితం గడపగలరని ఆమె వెల్లడించారు. ఆధునిక వైద్య సాంకేతికతతో ఇప్పుడు ఊపిరితిత్తుల వైఫల్యంతో బాధపడుతున్న రోగులకు కొత్త ఆశలు చిగురిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో యశోద హాస్పిటల్స్ మార్కెటింగ్ విభాగం ప్రతినిధులు సుధీర్ రెడ్డి, హరీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పెద్దమ్మ గుడి బోనాల ఉత్సవాలకు పూర్తి వసతులు

### డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు హామీ

కరీంనగర్,జూన్ 19(వాయిస్ టుడే): గత 50 సంవత్సరాలుగా ఆరుద్ర చివరి పాదంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న ముదిరాజుల ఆరాధ్య దైవం 'శ్రీశ్రీశ్రీ పెద్దమ్మతల్లి బోనాల జాతర' ఈ సంవత్సరం కూడా జులై 5, 2026నాడు ఘనంగా నిర్వహిస్తున్నామని,గత సంవత్సరాల తరహాలోనే ఈ ఏడాది కూడా నగరపాలక సంస్థ ద్వారా ఉత్సవాలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని కోరుతూ పట్టణ ముదిరాజ్ సంఘం నాయకులు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ మరియు మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు టీ ఎం ఎం జిల్లా ముదిరాజ్ సంఘము ప్రధాన కార్యదర్శి,11 వ డివిజన్ బిజెపి అభ్యర్థి పండుగ స్వప్న-నాగరాజు ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చారు.ఈ విజ్ఞప్తిపై యాదగిరి సునీల్ రావు సానుకూలంగా స్పందిస్తూ బోనాల పండుగను ఘనంగా,ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహించేందుకు నగరపాలక సంస్థ పక్షాన పూర్తి సహకారం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.ఉత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా భక్తుల దాహార్తిని తీర్చేందుకు సురక్షితమైన త్రాగునీటి ఏర్పాటు. ఎండ,వానల బారి నుండి భక్తులకు రక్షణ కల్పించేందుకు ఆలయ పరిసరాల్లో టెంట్లు వేయడం.రాత్రి సమయాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రత్యేక విద్యుత్ దీపాల ఏర్పాటు.జాతర జరిగే రోజుల్లో ఎప్పటికప్పుడు చెత్తను తొలగిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా సౌకర్యాలను తప్పకుండా కల్పిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కొలకాని నర్సయ్య ముదిరాజ్,జిల్లా మరియు పట్టణ ప్రధాన కార్యదర్శి పండుగ నాగరాజు,కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

కరీంనగర్,జూన్ 19(వాయిస్ టుడే): కాంగ్రెస్ యువ నాయకులు రాహుల్ గాంధీ కాబోయే భారత ప్రధాని అని మాజీ కార్పొరేటర్ హర్ష మల్లేశం అన్నారు.జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రావు చౌరస్తా వద్ద రాహుల్ గాంధీ జన్మదిన పురస్కరించుకొని మాజీ కార్పొరేటర్ అర్ష మల్లేశం ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ కుటుంబాలు త్యాగాలకు మారుపేరని,వారి వారసత్వాన్ని పునికి పుచ్చుకొని,భారతదేశ రాజకీయాలలో కాంగ్రెస్ పార్టీని ముందుకు తీసుకెళుతున్న యువ నాయకులు రాహుల్ గాంధీ అని కొనియాడారు.రానున్న రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసి,దేశ ప్రధానిగా వారు సేవలందించడం ఖాయం అని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కాశెట్టి శ్రీనివాస్,మీసాల శంకర్,మూల క్రిష్ణ రెడ్డి,అనంతుల రమేశ్,దుగ్గు మహేందర్,అహ్మద్ హుస్సేన్,గండి గణేష్,వజీర్ ఫారుఖ్,మహమ్మద్ సమి,అహ్మద్,మీసాల గంగ రామ్ పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ మహాశక్తి దేవాలయ షోడశ [16వ] వార్షికోత్సవం





### దేవాలయం కోరికలు తీర్చే కేంద్రం కాదు ఓ ఆధ్యాత్మిక స్ఫూర్తి కేంద్రం.

### వార్షికోత్సవం సందర్భంగా జగద్గురువులు శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి వ్యాఖ్యలు

కరీంనగర్,జూన్ 19(వాయిస్ టుడే): కరీంనగర్ ప్రజల ఆరాధ్య దైవాలు, మహిమాన్విత శక్తి స్వరూపులైన శ్రీ మహాదుర్గ,శ్రీ మహాలక్ష్మి,శ్రీ మహాసరస్వతి అమ్మవార్లు కొలువుదీరిన దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయం.అఖండ భక్తి పారవశ్యంతో ఆధ్యాత్మిక శోభతో ఈ దేవాలయ షోడశ (16వ) వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామి వారి దివ్య పర్యవేక్షణలో జరిగిన ఈ వేడుకలకు భక్తులు భారీగా తరలివచ్చారు. సర్వాంగ సుందరంగా అలంకరించిన ఆలయంలో తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు.వైభవంగా పూజా కార్యక్రమాలు,అభిషేకాలు జరిగాయి.ఉదయం 4:30 గంటలకు జగద్గురువుల కరకమలాల ద్వారా శ్రీ లక్ష్మీ గణపతి స్వామి,శ్రీ మహాదుర్గ,శ్రీ మహాలక్ష్మి,శ్రీ మహాసరస్వతి అమ్మవార్లు,అనంతనాగేంద్ర స్వామి వారికి విశేష అభిషేకాలు నిర్వహించారు.ఉదయం 8:00 గంటలకు స్వస్తిపుణ్యాహవాచనం, గణపతి పూజ,అఖండ దీపారాధన, సర్వతోభద్ర మండల పూజలను భక్తిశ్రద్ధలతో జరిపారు.లోక కళ్యాణార్థం లక్ష్మీగణపతి హోమం, రుద్ర సహిత చండీ హోమాలను వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య నిర్వహించి,పూర్ణాహుతితో కార్యక్రమాన్ని సంపన్నం చేశారు.ఈ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా భక్తులకు జగద్గురువుల దివ్యోపదేశం చేశారు.శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామి భక్తులను ఉద్దేశించి అనుగ్రహ భాషణం చేశారు.ఆ సందర్భంగా విద్యారణ భారతీయ స్వామి మాట్లాడుతూ దేవాలయం అంటే కేవలం కోరికలు తీర్చుకునే కేంద్రం కాదు; అది ఒక గొప్ప ఆధ్యాత్మిక స్ఫూర్తి కేంద్రం.ఇక్కడ లభించే ప్రశాంతతను మనం అనుభవంలోకి తెచ్చుకోవాలన్నారు.దైనందిన అలవాట్లులో మార్పు చేసుకోవాలన్నారు.మనుషులు ఆరోగ్యంగా,ఉత్సాహంగా ఉండటానికి ప్రతిరోజూ సూర్య నమస్కారాలు ఆచరించాలని, దీనివల్ల మనకు అపారమైన శక్తి లభించడమే కాకుండా,అంతా శుభం జరుగుతుందన్నారు.సమాజంలో మనం విడిపోతే పడిపోతాం.అదే కలిసి ఉంటే బలంగా ఉంటాం. ఐక్యమత్యమే మహా బలం,ఇదే ధర్మ మార్గంఅన్నారు.మహిళలకు కూడా పై నినాదం వర్తిస్తుందన్నారు. ఎందుకంటే మహిళలు తమ వెంట్రుకలను గట్టిగా అల్లుకొని ముడి వేసుకుంటే వెంట్రుకలు బలంగా ఉంటాయని, ఫ్యాషన్ కోసం విరబోసుకునే విధంగా చేస్తే జుట్టు రాలిపోయి బలహీన పడతారని స్వామీజీ సందర్భంగా అన్నారు. తలకు నూనెకి పెట్టుకోవడం ఎంతో ముఖ్యమన్నారు.విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ నడవాలన్నా, వాహనాలు నడవాలన్నా ఆయిల్ ప్రాముఖ్యత ఎంత ఉందో,మనిషికి తలపై ఆయిల్ పెట్టుకోవడం కూడా అంతే ముఖ్యమైందన్నారు.తలలో ఉండే మెదడు సరిగా పనిచేయాలన్న నూనె రాయడం తప్పనిసరి అన్నారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో అశేష సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

# మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి

### కార్మిక వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

### సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్



కరీంనగర్,జూన్ 19(వాయిస్ టుడే): రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, తమ న్యాయమైన మున్సిపల్ కార్మికుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కురి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు.మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో కార్పొరేషన్ ఎదుట చేస్తున్న దీక్షా శిబిరాన్ని సందర్శించి , సిపిఎం జిల్లా కమిటీ తరపున సంపూర్ణ మద్దతును ప్రకటించారు.ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను కొనసాగిస్తూనే,కార్మిక వర్గాన్ని మరింత కట్టు బానిసలుగా చేసే చట్టాలు చేస్తున్నాయని విమర్శించారు. స్వాతంత్రానికి పూర్వం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తెచ్చిందన్నారు.ఈ లేబర్ కోడ్ల వల్ల కార్మిక వర్గానికి ఎలాంటి ప్రయోజనం లేకపోగా కార్పొరేట్లకు, పెట్టుబడుదారుల దోపిడీకి మార్గం సుగమం చేసిందన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ కార్మిక వర్గానికి అనేక హామీలు ఇచ్చి రెండున్నర సంవత్సరాలు పూర్తయినప్పటికీ హామీలు అమలు చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. జిల్లాలో ఈఎస్ఐ ఆసుపత్రి లేకపోవడంతో కార్మికులు ఆర్థికంగా నష్టపోతున్నారనీ అన్నారు.ఈఎస్ఐ ఆసుపత్రినిజిల్లాలో ఏర్పాటు చేయడంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ పూర్తిగా విఫలమైనాడన్నారు.కేంద్ర మంత్రిగా ఉండి ఏం ప్రయోజనం అని ప్రశ్నించారు.వెంటనే జిల్లాలో ఈఎస్ఐ ఆస్పత్రిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.మున్సిపాలిటీలో పనిచేసే ఔట్సోర్సింగ్ ఎన్ ఎం ఆర్ పిక్స్ పే కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.రెండవ పిఆర్సి ప్రకటించి,కనీస వేతనం నెలకు 26,000 ఇవ్వాలన్నారు.మున్సిపాలిటీలో పని చేసే కార్మికులందరూ పేద బడుగు బలహీన వర్గాల వారేనని అందరికీ ఇల్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ లో పనిచేసే కార్మికులకు ప్రతి సంవత్సరం రక్షణ పరికరాలు,గ్లౌజులు, బెల్లం, రెయిన్ కోట్,కొబ్బరి నూనె,చెప్పుల లాంటి కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్ద కాలం దాటిన కార్మిక వర్గం సమస్యలు పరిష్కారం కాకపోవడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలే కారణమన్నారు.కార్మిక వర్గం సంఘటితమై న్యాయమైన హక్కులు సాధించుకోవడం కోసం ఉద్యమాలు, పోరాటాలు ఉధృతం చేయాలని, కార్మిక వర్గ పోరాటాలకు సిపిఎం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు డి నరేష్ పటేల్,టౌన్ కమిటీ సభ్యులు పుల్లెల మల్లయ్య పాల్గొన్నారు.

# నగరంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదినోత్సవ వేడుకలు



కరీంనగర్,జూన్ 19(వాయిస్ టుడే): నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చొప్పదండి శాసనసభ్యులు,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం,రాష్ట్ర మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, కరీంనగర్ కార్పొరేషన్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్ గౌడ్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మేడిపల్లి సత్యం మాట్లాడుతూ కాంగ్రెస్ సీనియర్ నాయకులు,లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ దేశ రాజకీయాల్లో 2004 నుండి పార్లమెంటు సభ్యుడిగా, యూపీఏ హయాంలో 2004 నుండి 2014 వరకు అనేక చట్టాల రూపకల్పనలో, సంక్షేమ పథకాల రూపకల్పనలో రాహుల్ గాంధీ సలహాలు సూచనలు దేశ ప్రగతిలో ఎంతగానో ఉపయోగపడ్డాయని,ఇన్ఫర్మేషన్ యాక్ట్,ఉపాధి హామీ పథకం,రైతు ఎడ్యుకేషన్ లాంటి విప్లవాత్మక చట్టాల రూపకల్పనలో రాహుల్ గాంధీ సహకారం ఎంతో ఉంది అని,ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నియంతృత్వ పాలనకు నిరసనగా ఈ దేశ ప్రజలందరినీ ఐక్యమత్యం చేయాలని,దేశంలో ప్రజలందరూ కుల, మతాలకు అతీతంగా ఐక్య మత్యంగా ఉండాలని,కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు సుమారు నాలుగు వేల కిలోమీటర్లకు పైగా పాదయాత్ర చేశారని,దేశ ప్రజలతో మమేకమైన రాహుల్ గాంధీకి భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, భవిష్యత్తులో దేశానికి ప్రధానమంత్రి కావాలని,2029 ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలనే లక్ష్యంతో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుడి వలె కంకణ బద్ధులై పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు మడుపు మోహన్,పులి ఆంజనేయులుగౌడ్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి,ముత్యం శంకర్ గౌడ్, వెన్నం రజిత రెడ్డి,గడ్డం విలాస్ రెడ్డి, ఆకారపు భాస్కర్ రెడ్డి,ఇప్ప శ్రీనివాస్ రెడ్డి,వరాల నర్సింగం, బొబ్బిలి విక్టర్,కామ్రెడ్డి రాంరెడ్డి,నిహాల్,వెన్న రాజ మల్లయ్య, కుంభాల రాజకుమార్, కొమ్మెర బోయిన సువీన్ యాదవ్,ఇమ్రాన్, దన్ను సింగ్, వసీం,షబానా మహమ్మద్, గడప శ్రీనివాస్, కోడూరు రవీందర్ గౌడ్, ఆకుల ఉదయ్, ముంద మహేష్,మాజీద్ అలీ ఖాన్, మాలోతు మహాలక్ష్మి,దిండిగాల మధు,వేల్పుల వెంకటేష్,అహమ్మద్ అలీ, కపిల్ మాధవ్,మాదాసు శ్రీనివాస్, ఇమ్రాన్ ఘని,పెంట శేఖర్,కాసెట్టి శ్రీనివాస్,ములకల కవిత,హస్తపురం తిరుమల,సుంకరి గణపతి,మన్నె జ్యోతి రెడ్డి,సమీ, కంకణాల అనిల్ కుమార్ గుప్తా,అమీర్, హనీఫ్, స్వప్న శ్రీ,బత్తిని చంద్రయ్య గౌడ్, మూల జయపాల్,సత్తినేని శ్రీకాంత్,మూల కృష్ణారెడ్డి, రూపు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,బండి శరణ్య, హైమద్, ముక్క భాస్కర్,గున్నాల రమేష్,కలీం మొద్దిన్,బషీరుద్దీన్,రంగా నాయక్,రాచర్ల పద్మ,సింగిరెడ్డి రామిరెడ్డి, ఫారూఖ్,గండి గణేష్,అక్బర్ పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు రూ.28.15 కోట్ల కేంద్ర ప్రభుత్వ నిధులు మంజూరు ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే జూన్19: నిర్మల్ జిల్లా నిర్మల్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు 28.15 కోట్ల కేంద్ర ప్రభుత్వ నిధులు మంజూరు అయినట్లు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో నూతన సీసీ రోడ్లు డ్రైనేజ్ ల నిర్మాణానికి రూ. 19.15 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. త్వరలోనే పనులు ప్రారంభం కానున్నాయని అన్నారు. అలాగే రూ. 9 కోట్ల తో 30 గ్రామాల్లో అగ్రికల్చర్ గోదాములు మంజూరైనట్లు తెలిపారు. గ్రామాల అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని, కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని తెలిపారు.

# తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా మహాసభను జయప్రదం చేయండి

## తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటోల్ల వెంకటస్వామి



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే జూన్ 19: నిర్మల్ జిల్లా నిర్మల్ లో శుక్రవారం రోజు ఆర్ అండ్ బి అతిథి గృహంలో విలేకరుల సమావేశంలో తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటోల్ల వెంకటస్వామి మాట్లాడుతూ తేదీ.20.06.2026 శనివారం రోజున నిర్మల్ జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో సంఘ భవనంలో ఉదయం 11 గంటలకు తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా మహాసభ నిర్వహించబడును. ఈ మహాసభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాటుకూరి మల్లేష్, వ్యవస్థాపక నాయకులు సలహాదారులు ఆరెల్లి మల్లేష్, రాష్ట్ర అధ్యక్షులు కాదేపురం గంగన్న, లు హాజరవుతున్నారు. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యము అక్రిడిటేషన్ కార్డులు, బస్సు పాసులు, రైల్వే పాపులు, హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాల గురించి ఇతర సమస్యల గురించి చర్చనియా అంశాలను మాట్లాడుకొనబడును. మహాసభ అనంతరం జిల్లా కలెక్టర్ కి, డిపిఆర్ఓ కి వివిధ అంశాలపై మెమోరండం అందజేయబడును. కావున ఈ కార్యక్రమానికి జిల్లాలోని ఎస్సీ ఎస్టీ ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులందరూ అత్యధిక సంఖ్యలో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు. కార్యక్రమానికి చెందిన కరపత్రాలను విడుదల చేశారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటోల్ల వెంకటస్వామి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఈరోల పురుషోత్తం, జర్నలిస్టు లు కాంబ్లే సూర్యకాంత్, రాజు ముదిరాజ్, పోశెట్టి, మధుకర్, గంగాధర్, ఠాగూర్ రాజు సింగ్, సగం మోహన్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో ఇంటర్నెట్ టెక్నీషియన్ దుర్మరణం

## గన్నవరం మండలంలో విషాదం




కృష్ణా జిల్లా-గన్నవరం(వాయిస్ టుడే): గన్నవరం మండల పరిధిలోని వెంకటనరసింహపురం సమీపంలో జరిగిన ఒక ఘోర ప్రమాదంలో ఇంటర్నెట్ కేబుల్ వైర్లు మరమ్మతులు చేస్తూ ఓ యువకుడు విద్యుత్ షాక్‌తో అక్కడికక్కడే మరణించాడు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గన్నవరం మండలం గొల్లనపల్లి గ్రామానికి చెందిన పోతన బోయిాన చంద్ర శేఖర్ అనే యువకుడు ఇంటర్నెట్ కేబుల్స్ రిపేర్ పనులు చేస్తుంటాడు. ఈ క్రమంలో వెంకటనరసింహపురం పరిసర ప్రాంతంలో కేబుల్ వైర్లకు మరమ్మతులు చేస్తుండగా, ప్రమాదవశాత్తూ పక్కనే ఉన్న విద్యుత్ తీగలు తగిలి తీవ్రమైన విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. కరెంట్ తీవ్రత ఎక్కువగా ఉండటంతో చంద్ర శేఖర్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు.ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గన్నవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. చేతికి అందివచ్చిన యువకుడు, కుటుంబానికి ఆధారమైన వ్యక్తి ఇలా అకస్మాత్తుగా ప్రమాదంలో మరణించడంతో గొల్లనపల్లి గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. భార్యాపిల్లలు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

# బెస్ట్ అవైలబుల్ పాఠశాలల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే జూన్ 19: నిర్మల్ జిల్లాలో కొనసాగుతున్న బెస్ట్ అవైలబుల్ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులకు సంబంధించిన పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేసి విద్యార్థులకు అందవలసిన నోటి బుక్స్ యూనిఫామ్స్, హాస్టల్ వసతి వంటి ఉచిత సదుపాయాలకు అవరోధాలు కలగకుండా చూడాలని జిల్లా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్ ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న కి వినతి పత్రం అందజేయడం జరిగింది. సమస్యని తొందరగా పరిష్కరించాలని లేని యెడల విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటోల్ల వెంకటస్వామి, జే, అశోక్, టీ సురేందర్, ముత్యం, రమేష్ తదితర విద్యార్థి తల్లితండ్రులు పాల్గొన్నారు.

# యువ రచయిత ఆకాష్ కేడేవార్ రాసిన నూతన పుస్తకం 'నాన్న ఒక నిశ్శబ్ద సముద్రం' జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరణ



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే జూన్19: నిర్మల్ జిల్లా కుంటాల మండలం లింబ (కె)తాజాగా ఈ పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా వీక్షించారు. పుస్తకంలోని సారాంశం, నాన్నగారిపై రాసిన భావోద్వేగపూరితమైన రచనా శైలి ఎంతో అద్భుతంగా ఉన్నాయని కలెక్టర్ కొనియాడారు. ఈ సందర్భంగా రచయిత ఆకాష్ కేడేవార్ కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసి తన పుస్తకాన్ని బహుకరించారు. సమాజంలో తండ్రి పాత్రను, ఆయన నిశ్శబ్ద త్యాగాలను అద్భుతంగా ఆవిష్కరించిన ఈ పుస్తకం ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేస్తుందని కలెక్టర్ ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. గ్రామీణ ప్రాంతం నుండి వచ్చిన ఆకాష్ ఎమ్మెస్సీ మైక్రోబయాలజీ చేస్తూ పాటలు పాడటం రాయడం చేస్తున్నారు ఆకాష్ లో ఎంతో మంచి సృజనాత్మకత ఉందని, భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని గొప్ప పుస్తకాలు ఆయన నుండి రావాలని ఆకాంక్షిస్తూ, రచయితను ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఉన్నతాధికారి అయిన కలెక్టర్ నుండి ఈ స్థాయి గుర్తింపు మరియు అభినందనలు లభించడం పట్ల రచయిత ఆకాష్ కేడేవార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ అభినందన తనలో మరింత బాధ్యతను పెంచిందని, తన అత్త మామల ప్రోత్సాహంతో స్ఫూర్తితోనే ఈ పుస్తకాన్ని రాయగలిగానని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని మంచి రచనలు చేయడానికి కలెక్టర్ గారి మాటలు తనకు ఎంతో స్ఫూర్తినిచ్చాయని ఆయన పేర్కొన్నారు. ఆకాష్‌ను కలెక్టర్ అభినందించడం పట్ల లింబా (కే) గ్రామ ప్రజలు, మండల ప్రముఖులు సంతోషం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలుపుతున్నారు.



# సోన్ మండల కేంద్రంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే జూన్19: నిర్మల్ జిల్లా సోన్ మండల కేంద్రంలో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శుక్రవారం ఘనంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఒకచోట చేరి కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ.. దేశంలో ప్రజాస్వామ్య, రాజ్యాంగ పరిరక్షణ కోసం, బలహీన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న ఏకైక ధీశాలి రాహుల్ గాంధీ అని కొనియాడారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీ మరిన్ని పుట్టినరోజులు జరుపుకుంటూ, భవిష్యత్తులో దేశానికి నాయకత్వం వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



# నిరుపేదలకు అన్నదానం

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే జూన్19: నిర్మల్ జిల్లా ఈరోజు ఫుడ్ బ్యాంక్ భైంసా ఆధ్వర్యంలో లిభైంసా చుట్టుపక్కలలి ప్రాంతాలలో గల నిరుపేదలకు, ఇటుక బట్టిలలోని నిరుపేద కార్మికులకు దాదాపు లి120 మందికిలి ఫుడ్ బ్యాంక్ భైంసా వ్యవస్థాపకులు యం ఆంజనేయులు అన్నదానం చేసి వారి ఆకలి తీర్చడం జరిగింది..

## ఆహారాన్ని వృధా చేయకండి....

ఈ సందర్భంగా మా అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ లియం ఆంజనేయులులి మాట్లాడుతూ పెళ్ళిళలో,ఇతర ఫంక్షన్లలలో మిగిలిన ఆహారాన్ని వృదాచేయవద్దని తినడానికి ఆహారం దొరకక ఎందరో నిరుపేదలు ఆకలితో అలమటిస్తూ మరణిస్తున్నారని.. దయచేసి మీ మీ ఫంక్షన్లలో ఆహారం మిగిలిపోతే మాకు లి9912267973 నంబర్ కులి సమాచారం ఇవ్వగలరని కోరడం జరిగింది.

# రాహుల్ గాంధీని ప్రధానిగా చూడటమే కాంగ్రెస్ కార్యకర్తల లక్ష్యం

## రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా॥ సిద్దం ఉజ్వల్ రెడ్డి



ఝురాసంగం, జూన్19 (వాయిస్ టుడే) : జహీరాబాద్, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు జహీరాబాద్ పట్టణంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా॥ సిద్దం ఉజ్వల్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన ఈ వేడుకల్లో ఆయన స్థానిక నాయకులు, పార్టీ శ్రేణులతో కలిసి ఉత్సాహంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశ సమగ్రత, ఐక్యత కోసం రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు చారిత్రక పాదయాత్ర నిర్వహించారని గుర్తుచేశారు. ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా దేశ ఐక్యత కోసం రాహుల్ గాంధీ అహర్నిశలు శ్రమిస్తున్నారని కొనియాడారు. 2029 సార్వత్రిక ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చూడటమే ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఏకైక లక్ష్యం కావాలని, ఇందుకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ ముబీన్, మున్సిపల్ చైర్మన్ యూనూస్, జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి. నర్సింహారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ శిరీష సురేందర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు నాగిరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు శ్రీధర్ రెడ్డి, జాఫర్, రంగా అరుణ్, జమిలాలోద్దిన్, అక్రమ్, జావిద్, జహీంగిర్, నిజాం, అతిక్, సర్పంచ్‌లు నరేష్, బ్రహ్మానంద రెడ్డి,సీనియర్ నాయకులు పట్లోళ్ళ శ్రీకాంత్ రెడ్డి,మోతిరాం,హర్షవర్ధన్ రెడ్డిలతో పాటు జహీరాబాద్ పట్టణంలోని అన్ని వార్డుల ఇంచార్జులు, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే కవ్వంపల్లి ఆధ్వర్యంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

మానకొండుర్,జూన్ 19(వాయిస్ టుడే):కాంగ్రెస్ పార్టీ అగ్రనేత,లోక్‌సభ కాంగ్రెస్ పక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను శుక్రవారం గాంధీ భవన్‌లో టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్,మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు,కార్యకర్తల సమక్షంలో ఎమ్మెల్యే కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేయడమే మనందరి లక్ష్యం కావాలన్నారు.ఈ దిశగా పార్టీ శ్రేణులంతా క్షేత్రస్థాయిలో గట్టి కృషి చేయాలన్నారు.దేశ రాజకీయాల్లో విలువలతో కూడిన నాయకత్వానికి రాహుల్ గాంధీ ప్రతీకగా నిలిచారని ఆయన పేర్కొన్నారు.ప్రజాస్వామ్య పరిరక్షణ,రాజ్యాంగ విలువల కాపాడటం,సామాజిక న్యాయం సాధన కోసం ఆయన నిరంతరం పోరాటం చేస్తున్నారని కొనియాడారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో దేశానికి దూరదృష్టి కలిగిన,ప్రజల సంక్షేమం పట్ల అంకితభావంతో పనిచేసే నాయకత్వం అవసరమని,ఆ లక్షణాలన్నీ రాహుల్ గాంధీలో మెండుగా ఉన్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.దేశంలోని యువత, రైతులు, కార్మికులు,మహిళలు,వెనుకబడిన వర్గాల సమస్యలను పార్లమెంట్‌తో పాటు ప్రజల మధ్యకు తీసుకెళ్లిన నాయకుడు రాహుల్ గాంధీయేనని అన్నారు.భారత్ జోడో యాత్ర,భారత్ జోడో న్యాయ యాత్రల ద్వారా దేశ ప్రజల్లో ఐక్యత, సోదరభావం, సామాజిక సమానత్వం సందేశాన్ని బలంగా చాటారని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను గ్రామీణ స్థాయి వరకు తీసుకెళ్లి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.రాహుల్ గాంధీ ఆశయాల సాధన కోసం ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి,రాష్ట్ర కోఆర్డినేటర్ ఆరెపల్లి రాజేందర్,ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు గడ్డం శ్రీనివాస్,జగన్,వినోద్ సింగ్, నర్సింహ,ఓం ప్రకాశ్,చంద్రయ్య, చంద్రశేఖర్,పలు జిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు.



# సిల్ట్ తొలగింపు పనులను పర్యవేక్షించిన నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

కరీంనగర్,జూన్ 19(వాయిస్ టుడే): నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నగర పరిశుభ్రత,ప్రజారోగ్య పరిరక్షణ లక్ష్యంగా చేపడుతున్న స్పెషల్ శానిటేషన్ ప్రోగ్రాంలో భాగంగా నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ 20వ,56వ డివిజన్లలో కొనసాగుతున్న సిల్ట్ తొలగింపు పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో నగరంలో నీటి నిల్వలు ఏర్పడకుండా, మురికి కాలువల్లో నీటి ప్రవాహం సజావుగా ఉండేలా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.కాలువల్లో పేరుకుపోయిన సిల్ట్,చెత్తను పూర్తిస్థాయిలో తొలగించడం ద్వారా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.నగరంలోని ప్రతి డివిజన్‌లో పారిశుద్ధ్య పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించడమే నగరపాలక సంస్థ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ప్రజలు కూడా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా నగర అభివృద్ధికి సహకరించాలని కోరారు. అధికారులు,పారిశుద్ధ్య సిబ్బంది సమన్వయంతో పనిచేసి శానిటేషన్ కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలని సూచించిన మేయర్, ప్రజల నుంచి వచ్చే సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తాటి ప్రభావతి,పర్వతం మల్లేశం, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు,నాయకులు, పారిశుద్ధ్య సిబ్బంది,డివిజన్ల ప్రజలు పాల్గొన్నారు.



# శాతవాహన విశ్వవిద్యాలయంలో "ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన" కార్యక్రమం

కరీంనగర్,జూన్ 19(వాయిస్ టుడే): 2047 నాటికి భారతదేశాన్ని నైపుణ్యాభివృద్ధి చెందిన దేశంగా, ప్రపంచానికి మానవ వనరులను అందించే దేశంగా తీర్చిదిద్ది, ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా నిలపాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం "వికసిత్ భారత్" కార్యక్రమాన్ని అమలు చేస్తోందని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు. నగరంలోని శాతవాహన విశ్వవిద్యాలయంలో ప్రాంతీయ భవిష్యనిధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన "ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన" కార్యక్రమంలో మేయర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ నుండి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్ విధానంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. దేశంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, వారిని ప్రోత్సహించడం ఈ పథక ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.యువశక్తి దేశ అభివృద్ధికి కీలకమని గుర్తించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ,యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు పలు ప్రోత్సాహక కార్యక్రమాలను చేపడుతున్నారని కొనియాడారు. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా సుమారు 15 లక్షల మంది యువతకు ప్రోత్సాహకాలు అందజేయడం జరిగిందని వెల్లడించారు.కరీంనగర్ జిల్లాకు చెందిన యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉపాధి రంగంలో ముందుకు రావాలని మేయర్ పిలుపునిచ్చారు.యువత సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు, ప్రోత్సాహకాలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రాంతీయ పీఎఫ్ కమిషనర్,శాతవాహన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్,అదనపు కలెక్టర్, అధికారులు,విద్యార్థులు పాల్గొన్నారు.

వాయిస్ ఆఫ్ ప్రజలు
హైదరాబాద్
శనివారం 20 జూన్ 2026



## నిర్మల్‌లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే జూన్19: నిర్మల్ జిల్లా నిర్మల్ పట్టణంలో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలను నిర్మల్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ నిర్మల్ నియోజకవర్గ ఇన్చార్జి కూచాడి శ్రీహరి రావు నివాసంలో ఆ పార్టీ శ్రేణులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. డీసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు గాజుల రవికుమార్, కొట్టే శేఖర్, టిపిసిసి మైనారిటీ నాయకులు అజార్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడుతున్న నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. దేశ ప్రజల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తూ యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. దేశ భవిష్యత్తు మరింత బలంగా, అభివృద్ధి దిశగా సాగాలంటే రాహుల్ గాంధీ వంటి నాయకత్వం అవసరమని అన్నారు. ఈ కార్యక్రమం లో , జిల్లా కార్యదర్శి జిశాన్ అలీ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ అయ్యన్న పోశెట్టి, దేవరకోట ఆలయ చైర్మన్ ఆమెడా శ్రీనివాస్, మామడ మండల పార్టీ అధ్యక్షులు భుజంగా శ్రీనివాస్ రెడ్డి పోత రెడ్డి, రఫిక్, మొయినుద్దీన్ అంబాజీ, ఆరే చిరంజీవి, సందీప్ గంగాధర్ నర్సారెడ్డి సామావికాస్ తదితరులు పాల్గొన్నారు



## కుమార్ కుటుంబానికి రూ.17.72 లక్షల చెక్కు అందజేత

భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కేటీపీఎస్‌లో కమర్షియల్ సూపర్‌వైజర్‌గా పనిచేస్తూ అనారోగ్యంతో మృతి చెందిన డీఎంఎస్ కుమార్ కుటుంబానికి ఈసీసీఎస్ సికింద్రాబాద్ ఆధ్వర్యంలో ఎంబిఎఫ్ చెక్ అందజేశారు. సభ్యుడిగా ఉన్న కుమార్ పేరుపై ఉన్న జనరల్ లోన్, స్పెషల్ లోన్ కలిపి రూ.10.34 లక్షల రుణాన్ని సొసైటీ పూర్తిగా మాఫీ చేసింది. అదేవిధంగా ఎంబీఎఫ్ కింద రూ.4.38 లక్షలు, డీసీఆర్‌జీ కింద రూ.13.34 లక్షలు కలిపి మొత్తం రూ.17.72 లక్షల విలువైన చెక్కును నామినీ దాసరి పద్మజకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిడిసిఆర్ ఏఓ రాజేంద్ర బాబు, ఎస్సిఆర్ఎంయు డివిజనల్ ప్రెసిడెంట్ ఖాజా బాబా, ఏఐ పాషా, సిసిఎస్ డైరెక్టర్ అంజి యాదవ్, వెంకటేశ్వర్లు, రామారావు, పుల్లయ్య, పవన్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు మత్తు పదార్థాలపై సందస్సు: ఎస్సై నరేందర్

మహబూబ్నగర్ జిల్లా జూన్ 19 (వాయిస్ టుడే) : జడ్చర్ల/ నవబుపేట్ మత్తు రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా భాగస్వాములు కావాలని ఎస్ఐ నరేందర్ పేర్కొన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో'నషా ముక్త్ భారత్ అభియాన్'కార్యక్రమాన్ని,ఐసీడీఎస్ సూపర్వైజర్ పారిజాత ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సై నరేందర్ మాట్లాడుతూ.. సమాజంలోని వ్యక్తులు మత్తు పదార్థాలను ఉపయోగించడం వలన శారీరక ఆరోగ్యం దెబ్బతింటుందని,మెదడు పనితీరు తగ్గి జ్ఞాపకశక్తి బలహీనపడుతుందని,చదువుకునే యువతలో ఏకాగ్రత తగ్గి విద్యా ప్రగతి దెబ్బతింటుందని,మానసిక ఒత్తిడి,ఆందోళన,నిరాశ పెరుగుతాయని,కుటుంబ సభ్యులు,స్నేహితులతో సంబంధాలు దెబ్బతింటాయని,మత్తు పదార్థాలు లేని సమాజం కోసం అందరు కృషి చేయాలని ఆయన అన్నారు. అధికారులు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల పరిసరాల్లో పొగాకు ఉత్పత్తుల విక్రయాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించిన ఎస్సై కొప్పుల స్వాతి



సైదాపూర్: (వాయిస్ టుడే) సైదాపూర్ మండలంలోని విద్యసంస్థలకు100 మీటర్ల పరిధిలో పాఠశాలల పరిసరాల్లో పొగాకు ఉత్పత్తుల విక్రయాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించిన ఎస్సై కొప్పుల స్వాతి. పాఠశాల సమీపంలోని పాన్ షాపులు, కిరాణా దుకాణాలను పరిశీలించి విద్యార్థులకు పొగాకు ఉత్పత్తులు, గుట్కా, మద్యం విక్రయించవద్దని దుకాణదారులకు హెచ్చరికలు జారీ చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై కొప్పుల స్వాతి హెచ్చరించారు.ఎక్కడైనా విరుద్ధంగా విక్రయాలు జరిపితే పోలీస్లకు స్థానిక అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ఈ ప్రత్యేక తనిఖీలు చేపట్టినట్లు ఆమె తెలిపారు

# పేదల జోలికి రావొద్దు.. న్యాయం దక్కే వరకు పోరాడుతాం..

**పేదలకు అన్యాయం జరిగితే సహించబోం**

**ఎల్లప్పుడూ అణగారిన వర్గాల పక్షాన నిలిచా**

**భద్రకాళి మాడ వీధుల అభివృద్ధికి కేసీఆర్ హయాంలో రూ.30 కోట్ల నిధులు**

**ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం**

**మాజీ ఛీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**



కాజీపేట,వాయిస్ టుడే: పేద ప్రజల జోలికి ఎవరూ రావొద్దని, ఏ వర్గానికీ హాని కలగకుండా జరిగే అభివృద్ధిని తాము స్వాగతిస్తామని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే,బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. కాజీపేట మండల కేంద్రంలోని రైల్వే రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ తాను ప్రభుత్వ ఉద్యోగి బిడ్డనని..ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు తనకు బాగా తెలుసని, కుటుంబ సభ్యుడిగా ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటానని తెలిపారు. గతంలో తాను,మాజీ ఉప ముఖ్యమంత్రి,ప్రస్తుత స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కలిసి రైల్వే రిటైర్డ్ ఉద్యోగుల కోసం స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చామని,యూనియన్ కార్యాలయం ఏర్పాటుకు తన వంతు కృషి చేశానని పేర్కొన్నారు. అన్ని సంఘాలు, అసోసియేషన్లు, రిటైర్డ్ ఉద్యోగుల యూనియన్లకు కార్యాలయాల ఏర్పాటుకు సహకరించానన్నారు.

**పేదలకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తాం..**

వైఎస్ఆర్ నగర్ ప్రజల సమస్యలు తనకు తెలుసని,పేదలకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తానని విలేకరుల సమక్షంలో వినయ్ భాస్కర్ హామీ ఇచ్చారు. తన 20 ఏళ్ల ప్రజా జీవితంలో ఒక్క గుడిసెను కూడా కూల్చలేదని,పేదల జోలికి ఎవరినీ రానివ్వలేదని స్పష్టం చేశారు. వైఎస్ఆర్ నగర్ గుడిసెవాసుల సమస్యల పరిష్కారానికి దివంగత మాజీ కార్పొరేటర్ సదానందం కృషి చేశారని గుర్తు చేశారు. సామాన్యుల పక్షాన నిలబడటం తన రాజకీయ జీవిత లక్ష్యమని అన్నారు.

**చెరబండ రాజు కాలనీ గుడిసెలను తొలగించాలని కోరుకోలేదు..**

భద్రకాళి ఆలయ మాడ వీధుల అభివృద్ధి కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఒప్పించి రూ.30 కోట్ల నిధులు తీసుకువచ్చామని..అయితే చెరబండ రాజు కాలనీ గుడిసెలను తొలగించాలని తాను ఎప్పుడూ కోరలేదని తెలిపారు. చిత్తశుద్ధి ఉంటే అక్కడి ప్రజలకు సమీపంలోని ప్రభుత్వ భూమిలో పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తాను ఎవరినీ విమర్శించేందుకు రాలేదని,ప్రతి ఒక్కరూ ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా క్షేత్రం నుంచి తప్పుకునే వ్యక్తిని కాదని,ప్రజా సమస్యలు పరిష్కారమయ్యే వరకు ప్రజలతో కలిసి పోరాడుతానని స్పష్టం చేశారు. కోర్టులను గౌరవిస్తూనే పేదల పక్షాన నిలబడి న్యాయపరంగా పోరాటం కొనసాగిస్తానన్నారు. తనపై అసత్య ప్రచారాలు,అవినీతి ఆరోపణలు చేస్తున్న వారే ఎన్ఐటీ సమీపంలోని భూములను కబ్జా చేశారని ఆరోపించారు. తన హయాంలో కాజీపేటలో ఐటీఐ కళాశాల ఏర్పాటైందని,ప్రస్తుతం ఆ కళాశాల పరిస్థితిపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

**పేదలకు అన్యాయం చేస్తే సహించబోము..**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి 420 హామీలు,ఆరు గ్యారంటీలు ఇచ్చి వాటిలో ఒక్కటి కూడా పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని విమర్శించారు. అభివృద్ధికి తాము ఎప్పుడూ అడ్డుకాదని..కానీ కొందరి స్వార్థ ప్రయోజనాల కోసం పేదలకు అన్యాయం చేస్తే సహించబోమని హెచ్చరించారు. తనపై కేసులు పెట్టినా భయపడేది లేదని,పోరాటాలు తనకు కొత్త కాదన్నారు పేదలు,బాధితుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ,అధినేత కేసీఆర్,కేటీఆర్,హరీష్ రావు,గులాబీ శ్రేణులు ఎల్లప్పుడూ అండగా ఉంటాయని దాస్యం వినయ్ భాస్కర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నార్లగిరి రమేష్,సంకు నర్సింగ్,గబ్బెట శ్రీనివాస్,సుంచు కృష్ణ, పాలడుల శివకుమార్,తేలు సారంగపాణి,కోండ్ర శంకర్, తండమల్ల వేణు,బెదరకోట రంజిత్,దువ్వ కనకరాజు,బరిగెల వినయ్, మహమూద్,పాము రాజేష్,మరియాల కృష్ణ,కుమ్మరి రాజకుమార్, కుమ్మరి కోటిలింగం,నయీమ్ జుబేర్,సయ్యద్ యాకూబ్, నీరటి పావని,పెన్షనర్ యూనియన్ నాయకులు, వైఎస్సార్ నగర్ కాలనీవాసులు,తదితరులు పాల్గొన్నారు.



## గౌరారంలో ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు పర్యటన.. అభివృద్ధి, పార్టీ బలోపేతంపై దిశానిర్దేశం

వాయిస్ టుడే ప్రతినిధి ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బ్యూరో జూన్ 19: పిట్లం, జూన్ 19: జుక్కల్ నియోజకవర్గంలోని పిట్లం మండలం గౌరారం గ్రామంలో ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు పర్యటించి గ్రామాభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యలు, కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై స్థానిక నాయకులు, కార్యకర్తలతో విస్తృతంగా చర్చించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరువ చేయడంతో పాటు గ్రామాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ సమిష్టిగా పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు జూపాల శంకర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావుకు ఘన సన్మానం నిర్వహించారు. పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్న కార్యకర్తలను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో పిట్లం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామ్ రెడ్డి మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ నాయక్ మరియు సీనియర్ నాయకులు దయానంద్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్, వార్డు సభ్యులు కుమార్‌రాజు, గొల్ల మారుతి, సీనియర్ నాయకులు కుమ్మరి హనుమాన్లు, రేంజర్ల మైసయ్య, కొండ్ర మల్లేష్, గుల బాలయ్య, దొడ్ల సత్తయ్యతో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామాభివృద్ధి, పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.



## 200ల సేవ సేవా కార్యక్రమలను పూర్తి చేసుకున్న మన హిందూ సేవ సమితి

వరంగల్ ( వాయిస్ టుడే ) జూన్ 19 : సనాతన సేవ సమితి స్థాపించిన కేవలం 20 నెలల్లో 200 సేవా కార్యక్రమాలు చేయడం అంటే మాములు విషయం కాదనీ దాని వెనుక ఎంతో శ్రమ,ఎంతో శ్రద్ధ, ఎంతో సమయం పెడితే కానీ సాధ్యం అయ్యేది కాదని సంస్థ వ్యవస్థాపకుడు తాళ్ల పల్లి నగేష్ అన్నాడు. సమాజం లో ఆపద లో ఉన్నవారికి, వ్యాధి గ్రాస్తులకు, వృద్ధులకు, నిరుపేదలకు సరుకులు ఇవ్వడం పేద పిల్లలకు పుస్తకాలు దాతల సహాయం తో పెండ్లి చేసుకొనే ఆడ పిల్లలకు స్టీల్ సామానులు అందించడం, ఆదాయం లేని చిన్న దేవాలయల కు ఏదైనా అవసరం ఉంటే కోనివ్వడం, గోశాల లో గడ్డి అలాగే దాన అందించడం లాంటి వివిధ రకాలుగా సేవ కార్యక్రమాలు చేస్తూ హిందూ సేవ సమితి ముందుకు వెళ్ళుతుందని నగేష్ తెలిపారు. 200 వ సేవా కార్యక్రమం లో భాగంగా శుక్రవారం వరంగల్ కోటిలింగాల గుడి సమీపంలోని మణికంఠ కాలనీ లో గల,, అయ్యప్ప గుడి గోశాల లో గోమాతలకి క్వింటల్ దాన అందించామనీ అయన తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రూప్ వ్యవస్థాపకుడు తాళ్లపల్లి నగేష్,సలహాదారు ప్రతాపగిరి గణేష్, గ్రూప్ సభ్యులు గంగిడి ధర్మారెడ్డి,, మేరుగు కరుణాకర్,, ప్రతాపగిరి గణేష్, దిడ్డి మోహన్,,ముప్పారపు ప్రభాకర్, ప్రతాపగిరి రమేష్, ఓదెల తిరుపతి,, భద్రయ్య పాల్గొన్నారు.

## దేశానికి దిక్సూచి రాహుల్ గాంధీ

**మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్**



తొర్రూరు, జూన్ 19 వాయిస్ టుడే : సామాన్యులు,పేద ప్రజల సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తున్న రాహుల్ గాంధీ దేశానికి దిక్సూచి అని తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల,పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ లతో కలిసి చైర్మన్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన కుటుంబానికి చెందిన నాయకుడు రాహుల్ అని పేర్కొన్నారు.గాంధీ కుటుంబ వారసుడిగా రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చిన రాహుల్.. తనదైన మార్క్‌తో దేశ రాజకీయాల్లో కీలక శక్తిగా అవతరించారన్నారు.లోక్ సభ ఎన్నికల్లో విపక్షాలన్నింటినీ ఏకతాటిపైకి తీసుకొచ్చి అత్యంత బలీయ శక్తిగా ఉన్న బీజేపీని సమర్థంగా నిలువరించడంలో రాహుల్ చాలా వరకు సక్సెస్ అయ్యారని అభిప్రాయపడ్డారు.

ఆయన నాయకత్వం భవిష్యత్తులో దేశానికి అత్యంత అవసరమని తెలిపారు. దేశ భవిష్యత్తు ఆశాకిరణం రాహుల్ గాంధీ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి వెంకన్న యాదవ్, మున్సిపల్ కౌన్సిలర్ ముద్దసాని సురేష్,ఏఎంసీ డైరెక్టర్ కందాడి అచ్చిరెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండాల నర్సయ్య, జక్కా మహబూబ్ రెడ్డి, రవీంద్ర చారి, దొంగరి శంకర్, రాజేష్ యాదవ్,సర్పంచ్లు బంగారు రమేష్, ఎర్ర వెంకటరెడ్డి,అభిరాం నాయక్, మాధవరెడ్డి,కవిత బాలకృష్ణ, గంగా నరేష్, సావిత్రి శ్రీనివాస్, యూత్ పట్టణ అధ్యక్షుడు మహేష్ యాదవ్, నాయకులు గూడెల్లి రామచంద్రయ్య,చిన్న కోటయ్య, ప్రవీణ్ నాయక్,పరశురాములు, ఎర్రం రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎనీమియా రహిత సమాజమే లక్ష్యం



**డాక్టర్ సుగుణాకర్ రాజు**

తొర్రూరు, జూన్ 19 వాయిస్ టుడే : సికిల్‌సెల్ ఎనీమియా రహిత సమాజమే లక్ష్యమని తొర్రూరు ఏరియా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ సుగుణాకర్ రాజు అన్నారు. సికిల్ సెల్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వం ఆసుపత్రి నుంచి బస్టాండ్ కేంద్రం వరకు ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా. డాక్టర్ సుగుణాకర్ రాజు మాట్లాడుతూ....మేనరిక వివాహాలు, వంశపారపర్యంగా సికిల్‌సెల్ ఎనీమియా వ్యాధి సంక్రమిస్తుందన్నారు. సికిల్‌సెల్ ఎనీమియా అంటువ్యాధి కాదని, జన్యుపరమైన వ్యా?ధి అని, శరీరంలో రోగ నిరోధకశక్తి తగ్గి ఆక్సిజన్ స్థాయిలు క్షీణిస్తాయన్నారు. ప్రధానంగా రక్తహీనత లోపిస్తుందన్నారు. 2047 నాటికి సికిల్‌సెల్ ఎనీమియాను పూర్తిగా నిర్మూలించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశించాయని తెలిపారు. మహిళలు సికిల్‌సెల్ ఎనీమియాపై అవగాహన కలిగి ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి జ్వలిత, నందన దేవి, ప్రియాంక, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



## ఖిలా వరంగల్‌లో బిజెపి నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు పుట్టినరోజు వేడుకలు

వరంగల్ ( వాయిస్ టుడే ) జూన్ 19 : బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు పుట్టినరోజు సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గం పలుచోట్ల అయన అభిమానులు పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఖిలా వరంగల్ మధ్యకోట లో ప్రదీప్ రావు వీర అభిమాని కొప్పుల క్రాంతి ఆధ్వర్యంలో ఆర్య బాలుర ఉన్నత పాఠశాల లో పేద విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పెన్నుల పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం ఎర్రబెల్లి అభిమానులు నవనీత్ జాజు తదితరులు పాల్గొన్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**